وَمَآ أُبَرِّئُ نَفۡسِيٓۚ إِنَّ ٱلنَّفۡسَ لَأَمَّارَةُۢ بِٱلسُّوٓءِ إِلَّا مَا رَحِمَ رَبِّيٓۚ إِنَّ رَبِّي غَفُورٞ رَّحِيمٞ ﴿٥٣﴾

53. [(*)] "మరియు నన్ను నేను (ఈ నింద నుండి) విముక్తి చేసుకోవడం లేదు.[16] వాస్తవానికి మానవ మనస్సు చెడు (పాపం) చేయటానికి పురికొలుపుతూ ఉంటుంది – నా ప్రభువు కరుణించినవాడు తప్ప – నిశ్చయంగా, నా ప్రభువు క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

وَقَالَ ٱلۡمَلِكُ ٱئۡتُونِي بِهِۦٓ أَسۡتَخۡلِصۡهُ لِنَفۡسِيۖ فَلَمَّا كَلَّمَهُۥ قَالَ إِنَّكَ ٱلۡيَوۡمَ لَدَيۡنَا مَكِينٌ أَمِينٞ ﴿٥٤﴾

54. మరియు రాజు అన్నాడు:[17] "అతనిని నా వద్దకు తీసుకొనిరండి నేను అతనిని ప్రత్యేకంగా నా కొరకు నియమించుకుంటాను." (యూసుఫ్) అతనితో మాట్లాడినప్పుడు (రాజు) అన్నాడు: "నిశ్చయంగా నీవు ఈ నాటి నుండి మా వద్ద ఉన్నత స్థానంలో నమ్మకం గల వ్యక్తిగా పరిగణించబడతావు."

قَالَ ٱجۡعَلۡنِي عَلَىٰ خَزَآئِنِ ٱلۡأَرۡضِۖ إِنِّي حَفِيظٌ عَلِيمٞ ﴿٥٥﴾

55. (యూసుఫ్) అన్నాడు: "నన్ను దేశపు కోశాగారాధికారిగా నియమించండి. నిశ్చయంగా, నేను జ్ఞానం గల మంచి రక్షకుడను."

وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي ٱلۡأَرۡضِ يَتَبَوَّأُ مِنۡهَا حَيۡثُ يَشَآءُۚ نُصِيبُ بِرَحۡمَتِنَا مَن نَّشَآءُۖ وَلَا نُضِيعُ أَجۡرَ ٱلۡمُحۡسِنِينَ ﴿٥٦﴾

56. మరియు ఈ విధంగా మేము యూసుఫ్ కు భూమిపై అధికారాన్ని ప్రసాదించాము. దానితో అతను తన ఇష్ట ప్రకారం వ్యవహరించ గలిగాడు. మేము కోరిన వారి మీద మా కారుణ్యాన్ని ధారపోస్తాము. మరియు మేము సజ్జనుల ప్రతిఫలాన్ని వ్యర్థం చేయము.

وَلَأَجۡرُ ٱلۡأٓخِرَةِ خَيۡرٞ لِّلَّذِينَ ءَامَنُواْ وَكَانُواْ يَتَّقُونَ ﴿٥٧﴾

57. మరియు విశ్వసించి, భయ-భక్తులు గల వారికి, పరలోక ప్రతిఫలమే ఎంతో ఉత్తమమైనది.

وَجَآءَ إِخۡوَةُ يُوسُفَ فَدَخَلُواْ عَلَيۡهِ فَعَرَفَهُمۡ وَهُمۡ لَهُۥ مُنكِرُونَ ﴿٥٨﴾

58. మరియు యూసుఫ్ (జోసెఫ్) సోదరులు వచ్చి అతని ముందు ప్రవేశించారు. అతను వారిని గుర్తించాడు కాని, వారు అతనిని గుర్తించలేక పోయారు.

---

16) ఈ వాక్యాన్ని కొందరు వ్యాఖ్యాతలు యూసుఫ్ ('అ.స.) ఉచ్చరించారని మరికొందరు (ఇబ్నె-కసీ'ర్) ఇది 'అ'జీ'జ్ యొక్క ప్రవచనమని అంటారు.
17) ఆ రాజు పేరు **రయ్యాన్ బిన్-వలీద్** అంటారు.

59. మరియు అతను వారి సామాగ్రిని సిద్ధపరచిన తరువాత వారితో అన్నాడు: "మీ నాన్న కుమారుడైన మీ సోదరుణ్ణి [18] మీరు (మళ్ళీ వచ్చేటప్పుడు) నా వద్దకు తీసుకొనిరండి. ఏమీ? నేను ఏవిధంగా నిండుగా కొలిచి ఇస్తున్నానో మీరు చూడటం లేదా? నిశ్చయంగా ఆతిథ్యం చేసేవారిలో నేను ఉత్తముడను.

وَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ قَالَ ائْتُوْنِيْ بِاَخٍ لَّكُمْ مِّنْ اَبِيْكُمْ ۚ اَلَا تَرَوْنَ اَنِّيْٓ اُوْفِي الْكَيْلَ وَاَنَا خَيْرُ الْمُنْزِلِيْنَ ﴿٥٩﴾

60. "కాని మీరు అతనిని నా వద్దకు తీసుకొని రాకపోతే నా వద్ద మీకు ఎలాంటి (ధాన్యం) కొలిచివ్వటం జరగదు. అలాంటప్పుడు మీరు నా దరిదాపులకు కూడా రాకండి!"

فَاِنْ لَّمْ تَاْتُوْنِيْ بِهٖ فَلَا كَيْلَ لَكُمْ عِنْدِيْ وَلَا تَقْرَبُوْنِ ﴿٦٠﴾

61. వారు ఇలా అన్నారు: "మేము అతనిని గురించి అతని తండ్రిని ఒప్పించటానికి ప్రయత్నిస్తాము. మరియు మేము అలా తప్పకుండా చేస్తాము."

قَالُوْا سَنُرَاوِدُ عَنْهُ اَبَاهُ وَاِنَّا لَفٰعِلُوْنَ ﴿٦١﴾

62. మరియు (యూసుఫ్) తన సేవకులతో: "వారు (ధాన్యాన్ని కొనటానికి) తెచ్చిన సామగ్రిని (తిరిగి) వారి సంచులలో పెట్టండి. వారు తిరిగి తమ కుటుంబం వారి వద్దకు పోయిన తరువాత అది తెలుసుకొని బహుశా, తిరిగి రావచ్చు!" అని అన్నాడు.

وَقَالَ لِفِتْيٰنِهِ اجْعَلُوْا بِضَاعَتَهُمْ فِيْ رِحَالِهِمْ لَعَلَّهُمْ يَعْرِفُوْنَهَآ اِذَا انْقَلَبُوْٓا اِلٰٓى اَهْلِهِمْ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿٦٢﴾

63. వారు తమ తండ్రి దగ్గరకు తిరిగి వచ్చిన తరువాత అన్నారు: "నాన్నా! ఇక ముందు మనకు ధాన్యం ఇవ్వడానికి తిరస్కరించారు, కావున ధాన్యం తేవాలంటే! నీవు మా తమ్ముణ్ణి (బిన్యామీన్‌ను) మాతోపాటు పంపు మరియు నిశ్చయంగా, మేము అతనిని కాపాడుతాము."

فَلَمَّا رَجَعُوْٓا اِلٰٓى اَبِيْهِمْ قَالُوْا يٰٓاَبَانَا مُنِعَ مِنَّا الْكَيْلُ فَاَرْسِلْ مَعَنَآ اَخَانَا نَكْتَلْ وَاِنَّا لَهٗ لَحٰفِظُوْنَ ﴿٦٣﴾

64. (య'అఖూబ్) అన్నాడు: "ఏమీ? నేను మిమ్మల్ని అతని విషయంలో – ఇదివరకు అతని సోదరుని విషయంలో నమ్మినట్లు –

قَالَ هَلْ اٰمَنُكُمْ عَلَيْهِ اِلَّا كَمَآ اَمِنْتُكُمْ عَلٰٓى اَخِيْهِ مِنْ قَبْلُ ؕ

---

18) బిన్యామీన్ మరియు యూసుఫ్ ('అ.స.) ఇద్దరూ య'అఖూబ్ ('అ.స.) భార్య రాచెల్ (Rachel) కుమారులు. మిగతా పదిమంది యూసుఫ్ ('అ.స.) యొక్క సవతిసోదరులు.

నమ్మాలా? వాస్తవానికి, అల్లాహ్‌యే ఉత్తమ రక్షకుడు. కరుణించేవారిలో అందరి కంటే ఉత్తమమైన కారుణ్యమూర్తి ఆయనే!"

65. మరియు వారు తమ సామానును విప్పగా తమ సొమ్ము కూడా తమకు తిరిగి ఇవ్వబడటాన్ని చూసి తమ తండ్రితో అన్నారు: "నాన్నా! (చూడండి) ఇంకేం కావాలి? మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇవ్వబడింది. మరియు మేము మన ఇంటి వారి కొరకు మరింత ఎక్కువ ధాన్యం తేగలము. మేము మా తమ్ముణ్ణి కాపాడు కుంటాము. ఇంకా ఒక ఒంటెమోసే బరువు (ధాన్యం) కూడా ఎక్కువగా తీసుకొని రాగలము. ఇక అంత ధాన్యం కూడా (అదనంగా) సులభంగా లభిస్తుంది కదా!"

66. (య'అఖూబ్) అన్నాడు: "మీరు ముట్టడికి గురి అయితేనే తప్ప, అతనిని నా వద్దకు తప్పక తీసుకురాగలమని అల్లాహ్ పేరుతో నాముందు ప్రమాణం చేస్తేనేగానీ నేను అతనిని మీవెంట పంపను." వారు ప్రమాణం చేసిన తరువాత అతను అన్నాడు: "మన ఈ మాటలకు అల్లాహ్‌యే సాక్షి!"

67. (ఇంకా) ఇలా అన్నాడు: "ఓ నా కుమారులారా! మీరందరూ ఒకే ద్వారం గుండా ప్రవేశించకండి, మీరు వేర్వేరు ద్వారాల గుండా ప్రవేశించండి. [19] నేను మిమ్మల్ని

فَاللّٰهُ خَيۡرٌ حٰفِظًا ۖ وَّهُوَ اَرۡحَمُ الرّٰحِمِيۡنَ ﴿64﴾

وَلَمَّا فَتَحُوۡا مَتَاعَهُمۡ وَجَدُوۡا بِضَاعَتَهُمۡ رُدَّتۡ اِلَيۡهِمۡ‌ ؕ قَالُوۡا يٰۤاَبَانَا مَا نَبۡغِىۡ‌ ؕ هٰذِهٖ بِضَاعَتُنَا رُدَّتۡ اِلَيۡنَا‌ ۚ وَنَمِيۡرُ اَهۡلَنَا وَنَحۡفَظُ اَخَانَا وَنَزۡدَادُ كَيۡلَ بَعِيۡرٍ‌ ؕ ذٰلِكَ كَيۡلٌ يَّسِيۡرٌ ﴿65﴾

قَالَ لَنۡ اُرۡسِلَهٗ مَعَكُمۡ حَتّٰى تُؤۡتُوۡنِ مَوۡثِقًا مِّنَ اللّٰهِ لَتَاۡتُنَّنِىۡ بِهٖۤ اِلَّاۤ اَنۡ يُّحَاطَ بِكُمۡ‌ ۚ فَلَمَّاۤ اٰتَوۡهُ مَوۡثِقَهُمۡ قَالَ اللّٰهُ عَلٰى مَا نَقُوۡلُ وَكِيۡلٌ ﴿66﴾

وَقَالَ يٰبَنِىَّ لَا تَدۡخُلُوۡا مِنۡۢ بَابٍ وَّاحِدٍ وَّادۡخُلُوۡا مِنۡ اَبۡوَابٍ مُّتَفَرِّقَةٍ‌ ؕ وَمَاۤ اُغۡنِىۡ عَنۡكُمۡ مِّنَ

---

19) ఒకవేళ వారు 11 మంది ఒకే ద్వారంనుండి ప్రవేశిస్తే, బహుశా వారికి దిష్టి తగులవచ్చని వారి తండ్రి భావించారు. దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచించారు: **'అల్ -'ఐను 'హఖ్ఖు'** అంటే దిష్టి తగలటం నిజమే! ('స. బు'ఖారి. *కితాబ్-తిబ్బ, బాబ్ అల్-'ఐను 'హఖ్ఖు* మరియు 'స. ముస్లిం, *కితాబ్ అస్-సలాం, బాబ్ అత్-'తిబ్బ*). అతను దానికి తోడుగా ఈ *దు'వాలు* కూడా తెలిపారు. మీకు ఏదైన వస్తువు నచ్చితే **'బారకల్లాహ్'** అనండి. (ముఅ'త్తా' ఇమామ్ మాలిక్. అల్బానీ ప్రమాణీకం నం.1286) **మాషా' అల్లాహ్ లా ఖువ్వత ఇల్లా బిల్లాహ్** (18:39) చదవండి. *సూరహ్ అల్-ఫలఖ్* **(113)**, *సూరహ్ అన్-నాస్* **(114)** చదవండి. (*జామె తిర్మిజీ, అబ్'వాబ్ అ'త్-'తిబ్బ*).

اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ﴿67﴾

అల్లాహ్ (సంకల్పం) నుండి ఏవిధంగానూ తప్పించలేను. అంతిమ తీర్పు కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. నేను ఆయనను మాత్రమే నమ్ముకున్నాను. మరియు నమ్ముకునే వారు కేవలం ఆయననే (అల్లాహ్‌నే) నమ్ముకోవాలి."

وَلَمَّا دَخَلُوْا مِنْ حَيْثُ اَمَرَهُمْ اَبُوْهُمْ ؕ مَا كَانَ يُغْنِيْ عَنْهُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ اِلَّا حَاجَةً فِيْ نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ؕ وَاِنَّهٗ لَذُوْ عِلْمٍ لِّمَا عَلَّمْنٰهُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿68﴾

68. మరియు వారు తమ తండ్రి ఆజ్ఞ ప్రకారం (ఆ నగరంలో వేర్వేరు ద్వారాల గుండా) ప్రవేశించారు. అది కేవలం యఅ'ఖూబ్ మనస్సులోని కోరికలను పూర్తి చేయటానికి మాత్రమే కాని అల్లాహ్ సంకల్పం నుండి తప్పించుకోవటానికి, వారికి ఏ మాత్రమూ పనికిరాలేదు. మేము అతనికి నేర్పిన జ్ఞానం ప్రకారం అతను జ్ఞానవంతుడే కాని చాలా మందికి తెలియదు. [20]

وَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰۤى اِلَيْهِ اَخَاهُ قَالَ اِنِّيْۤ اَنَا اَخُوْكَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿69﴾

69. మరియు వారు యూసుఫ్ వద్ద ప్రవేశించగా అతను తన సోదరుణ్ణి (బిన్యామీన్‌ను) తన దగ్గరికి తీసుకున్నాడు. అతనితో అన్నాడు: "వాస్తవానికి! నేనే నీ (తప్పిపోయిన) సోదరుడను, కావున వారు ఇంత వరకు చేస్తూ వచ్చిన పనులకు నీవు దుఃఖపడకు."

فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِيْ رَحْلِ اَخِيْهِ ثُمَّ اَذَّنَ مُؤَذِّنٌ اَيَّتُهَا الْعِيْرُ اِنَّكُمْ لَسٰرِقُوْنَ ﴿70﴾

70. వారికి వారి సామగ్రి సిద్ధపరచిన తరువాత తన సోదరుని సామానులో ఒక నీరుత్రాగే పాత్రను[21] పెట్టాడు. ఆ పిదప ఒక ప్రకటించేవాడు ఇలా ప్రకటించాడు: "ఓ బిడారు వారలారా! మీరు నిశ్చయంగా దొంగలు!"

قَالُوْا وَاَقْبَلُوْا عَلَيْهِمْ مَّاذَا تَفْقِدُوْنَ ﴿71﴾

71. వారు (యూసుఫ్ సోదరులు) వారి వైపు తిరిగి ఇలా అన్నారు: "మీ వస్తువు ఏదైనా పోయిందా?"

---

20) ఆపదల నుండి తప్పించుకోవటానికి ప్రయత్నించడం మంచిదే, కాని ఎంత ప్రయత్నించినా విధివ్రాత నుండి తప్పించుకోవటం సాధ్యంకాని పని.

21) ఆ నీరు త్రాగే కప్పు వెండిది లేక బంగారుది.

قَالُوْا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَآءَ بِهٖ حِمْلُ بَعِيْرٍ وَّاَنَا بِهٖ زَعِيْمٌ ﴿72﴾

72. (కార్యకర్తలు) అన్నారు: "మేము రాజుగారి పాత్రను పోగొట్టుకున్నాము! మరియు ఎవడు దానిని తీసుకొని వస్తాడో అతనికి ఒక ఒంటె బరువు ధాన్యం (బహుమానంగా) ఇవ్వబడుతుంది. మరియు నేను దానికి బాధ్యుణ్ణి."

قَالُوْا تَاللّٰهِ لَقَدْ عَلِمْتُمْ مَّا جِئْنَا لِنُفْسِدَ فِي الْاَرْضِ وَمَا كُنَّا سٰرِقِيْنَ ﴿73﴾

73. (యూసుఫ్ సోదరులు) అన్నారు: "అల్లాహ్ సాక్షి! మీకు బాగా తెలుసు. మేము రాజ్యంలో సంక్షోభం రేకెత్తించటానికి రాలేదు మరియు మేము దొంగలము కాము!"

قَالُوْا فَمَا جَزَآؤُهٗۤ اِنْ كُنْتُمْ كٰذِبِيْنَ ﴿74﴾

74. (కార్యకర్తలు) అన్నారు: "మీరు అబద్ధమాడుతున్నారని తెలిస్తే దానికి శిక్ష ఏమిటి?"

قَالُوْا جَزَآؤُهٗ مَنْ وُّجِدَ فِيْ رَحْلِهٖ فَهُوَ جَزَآؤُهٗ ؕ كَذٰلِكَ نَجْزِي الظّٰلِمِيْنَ ﴿75﴾

75. వారు (యూసుఫ్ సోదరులు) జవాబిచ్చారు: "ఎవడి సామానులో ఆ పాత్ర దొరుకుతుందో అతడు దానికి పరిహారంగా (బానిసగా) ఉండాలి. మేము ఇదేవిధంగా దుర్మార్గులను శిక్షిస్తాము." [22]

فَبَدَاَ بِاَوْعِيَتِهِمْ قَبْلَ وِعَآءِ اَخِيْهِ ثُمَّ اسْتَخْرَجَهَا مِنْ وِّعَآءِ اَخِيْهِ ؕ كَذٰلِكَ كِدْنَا لِيُوْسُفَ ؕ مَا كَانَ لِيَاْخُذَ اَخَاهُ فِيْ دِيْنِ الْمَلِكِ اِلَّاۤ اَنْ يَّشَآءَ اللّٰهُ ؕ نَرْفَعُ دَرَجٰتٍ مَّنْ نَّشَآءُ ؕ وَفَوْقَ كُلِّ ذِيْ عِلْمٍ عَلِيْمٌ ﴿76﴾

76. అప్పుడతడు తన సోదరుని సామాను వెతికే ముందు, వారి (సవతి-సోదరుల) సామానులను వెతకటం ప్రారంభించాడు. చివరకు తన సోదరుని మూట నుండి దానిని (పాత్రను) బయటికి తీశాడు. ఈ విధంగా మేము యూసుఫ్ కొరకు ఉపాయము సూచించాము. ఈ విధంగా – అల్లాహ్ ఇచ్ఛయే లేకుంటే – అతను తన సోదరుణ్ణి, రాజధర్మం ప్రకారం ఆపుకోలేక పోయేవాడు. [23] మేము కోరిన వారి స్థానాలను పెంచుతాము.

---

22) య'అఖూబ్('అ.స.) షరీయత్‌లో దొంగతనంచేసినవాడు, పట్టుబడిన తరువాత దొంగిలించబడినసరకు యజమానిదగ్గరబానిసగాఉండాలి. కావున వారు కూడా ఆశిక్షనే ప్రతిపాదించారు.

23) ఈజిప్టు రాజ్య ధర్మం ప్రకారం యూసుఫ్ ('అ.స.) దొంగగా నిరూపించబడినా (బిన్యామీన్‌ను) ఆపుకోలేక పోయేవారు. కావున అతను ('అ.స.) తన మారు-సోదరులను మొదటనే ప్రశ్నించి దొంగతనం చేసిన వారి విషయంలో వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు.

మరియు జ్ఞానులందరిని మించిన జ్ఞాని ఒకడు (అల్లాహ్) ఉన్నాడు. **(1/8)**

قَالُوْٓا اِنْ يَّسْرِقْ فَقَدْ سَرَقَ اَخٌ لَّهٗ مِنْ قَبْلُ ۚ فَاَسَرَّهَا يُوْسُفُ فِيْ نَفْسِهٖ وَلَمْ يُبْدِهَا لَهُمْ ۚ قَالَ اَنْتُمْ شَرٌّ مَّكَانًا ۚ وَاللّٰهُ اَعْلَمُ بِمَا تَصِفُوْنَ ﴿77﴾

77. * (అతని సోదరులన్నారు): "ఇతడు దొంగతనం చేసినా (ఆశ్చర్యం లేదు)! వాస్తవానికి ఇతని సోదరుడు కూడా ఇంతకు ముందు దొంగతనం చేశాడు." ఇది విని యూసుఫ్ (కోపాన్ని) తన హృదయంలోనే దాచుకున్నాడు మరియు దానిని వారిపై వ్యక్తపరచలేదు. (తన మనస్సులో) అనుకున్నాడు: "మీరు చాల నీచమైన వారు మరియు మీరు పలికేది అల్లాహ్‌కు బాగా తెలుసు!"

قَالُوْا يٰٓاَيُّهَا الْعَزِيْزُ اِنَّ لَهٗٓ اَبًا شَيْخًا كَبِيْرًا فَخُذْ اَحَدَنَا مَكَانَهٗ ۚ اِنَّا نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ﴿78﴾

78. వారన్నారు: "ఓ సర్దార్ ('అ'జీ'జ్)! వాస్తవానికి, ఇతని తండ్రి చాలా ముసలివాడు, కావున ఇతనికి బదులుగా నీవు మాలో ఒకనిని ఆపుకో. వాస్తవానికి, మేము నిన్ను మేలు చేసేవానిగా చూస్తున్నాము."

قَالَ مَعَاذَ اللّٰهِ اَنْ نَّاْخُذَ اِلَّا مَنْ وَّجَدْنَا مَتَاعَنَا عِنْدَهٗٓ ۙ اِنَّآ اِذًا لَّظٰلِمُوْنَ ﴿79﴾

79. అతను అన్నాడు: "అల్లాహ్ నన్ను రక్షించు గాక! మా సొమ్ము ఎవరి వద్ద దొరికిందో అతనిని విడిచి, మరొకనిని మేమెలా పట్టుకోగలము. ఒకవేళ అలాచేస్తే నిశ్చయంగా, మేము దుర్మార్గుల మవుతాము."

فَلَمَّا اسْتَيْـَٔسُوْا مِنْهُ خَلَصُوْا نَجِيًّا ۗ قَالَ كَبِيْرُهُمْ اَلَمْ تَعْلَمُوْٓا اَنَّ اَبَاكُمْ قَدْ اَخَذَ عَلَيْكُمْ مَّوْثِقًا مِّنَ اللّٰهِ وَمِنْ قَبْلُ مَا فَرَّطْتُّمْ فِيْ يُوْسُفَ ۚ فَلَنْ اَبْرَحَ الْاَرْضَ حَتّٰى يَاْذَنَ لِيْٓ اَبِيْٓ اَوْ يَحْكُمَ اللّٰهُ لِيْ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿80﴾

80. తరువాత వారు అతని పట్ల నిరాశులై, ఆలోచించటానికి ఏకాంతంలో చేరారు! వారిలో పెద్దవాడు అన్నాడు: "ఏమీ? మీ తండ్రి వాస్తవానికి మీతో అల్లాహ్‌పై ప్రమాణం తీసుకున్న విషయం మీకు గుర్తులేదా? మరియు ఇంతకు పూర్వం మీరు యూసుఫ్ విషయంలో కూడా మాట తప్పారు కదా? కావున నేను నా తండ్రి నాకు అనుమతి ఇవ్వనంత వరకు, లేదా అల్లాహ్ నా గురించి తీర్పు చేయనంత వరకు, నేను ఈ దేశాన్ని వదలను. మరియు ఆయనే తీర్పుచేసే వారిలో అత్యుత్తముడు."

81. (ఇంకా ఇలా అన్నాడు): "మీరు మీ నాన్న దగ్గరికి పోయి అతనితో ఇలా చెప్పండి: 'నాన్నా! వాస్తవానికి నీ కుమారుడు దొంగతనం చేశాడు. మేము అతనిని (దొంగతనం చేస్తుండగా) చూడలేదు! మాకు తెలిసిందే (మేము చెబుతున్నాము). మరియు వాస్తవానికి రహస్యంగా జరిగే దానిని మేము చూడలేము కదా!

اِرۡجِعُوۡۤا اِلٰٓى اَبِيۡكُمۡ فَقُوۡلُوۡا يٰۤاَبَانَاۤ اِنَّ ابۡنَكَ سَرَقَ‌ۚ وَمَا شَهِدۡنَاۤ اِلَّا بِمَا عَلِمۡنَا وَمَا كُنَّا لِلۡغَيۡبِ حٰفِظِيۡنَ ﴿81﴾

82. " 'మరియు మేము ఉన్న (విడిది చేసిన) పట్టణవాసులను మరియు మేము కలిసి తిరిగి వచ్చిన బిడారు వారిని కూడా అడగండి. మరియు మేము నిశ్చయంగా, సత్యం పలుకుతున్నాము.' "

وَسۡـَٔلِ الۡقَرۡيَةَ الَّتِىۡ كُنَّا فِيۡهَا وَالۡعِيۡرَ الَّتِىۡۤ اَقۡبَلۡنَا فِيۡهَا‌ ؕ وَاِنَّا لَصٰدِقُوۡنَ ﴿82﴾

83. (య'అఖూబ్) అన్నాడు: "కానీ, మీ (దుష్ట) మనస్సులు మీ చేత మరొక ఘోర కార్యాన్ని తేలికగా చేయించాయి. ఇక నా కొరకు సహనమే మేలైనది. ఇక అల్లాహ్‌యే! వారందరినీ నా వద్దకు తీసుకురావచ్చు! నిశ్చయంగా, ఆయనే సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు."

قَالَ بَلۡ سَوَّلَتۡ لَـكُمۡ اَنۡفُسُكُمۡ اَمۡرًا‌ ؕ فَصَبۡرٌ جَمِيۡلٌ‌ ؕ عَسَى اللّٰهُ اَنۡ يَّاۡتِيَنِىۡ بِهِمۡ جَمِيۡعًا‌ ؕ اِنَّهٗ هُوَ الۡعَلِيۡمُ الۡحَكِيۡمُ ﴿83﴾

84. మరియు అతను వారి నుండి ముఖం త్రిప్పుకొని అన్నాడు: "అయ్యో! యూసుఫ్." అతని కన్నులు, దుఃఖం వలన తెల్లబడ్డాయి (చూపు పోయింది). అయినా అతను దానిని (వెలిబుచ్చకుండా) దాచుకున్నాడు.

وَتَوَلّٰى عَنۡهُمۡ وَقَالَ يٰۤاَسَفٰى عَلٰى يُوۡسُفَ وَابۡيَـضَّتۡ عَيۡنٰهُ مِنَ الۡحُزۡنِ فَهُوَ كَظِيۡمٌ ﴿84﴾

85. వారు (కుమారులు) అన్నారు: "అల్లాహ్ సాక్షిగా! నీవు వ్యాధితో కృశించిపోయే వరకో లేదా నశించిపోయే వరకో యూసుఫ్‌ను జ్ఞాపకం చేసుకుంటూనే ఉంటావు."

قَالُوۡا تَاللّٰهِ تَفۡتَؤُا تَذۡكُرُ يُوۡسُفَ حَتّٰى تَكُوۡنَ حَرَضًا اَوۡ تَكُوۡنَ مِنَ الۡهٰلِكِيۡنَ ﴿85﴾

86. (య'అఖూబ్) అన్నాడు: "వాస్తవానికి నా ఆవేదన మరియు నా దుఃఖము గురించి నేను కేవలం అల్లాహ్‌తో మాత్రమే ఫిర్యాదు చేసుకుంటాను. మరియు మీకు తెలియనిది నాకు అల్లాహ్ ద్వారా తెలుస్తుంది.

قَالَ اِنَّمَاۤ اَشۡكُوۡا بَثِّىۡ وَحُزۡنِىۡۤ اِلَى اللّٰهِ وَاَعۡلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعۡلَمُوۡنَ ﴿86﴾

يَٰبَنِيَّ اذْهَبُوْا فَتَحَسَّسُوْا مِنْ يُّوْسُفَ وَاَخِيْهِ وَلَا تَايْـَٔسُوْا مِنْ رَّوْحِ اللّٰهِ ؕ اِنَّهٗ لَا يَايْـَٔسُ مِنْ رَّوْحِ اللّٰهِ اِلَّا الْقَوْمُ الْكٰفِرُوْنَ ﴿87﴾

87. నా కుమారులారా! మీరు పోయి యూసుఫ్ ను మరియు అతని సోదరుణ్ణి గురించి దర్యాప్తు చేయండి మరియు అల్లాహ్ అనుగ్రహం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా, సత్య-తిరస్కార జాతికి చెందిన వారు తప్ప, ఇతరులు అల్లాహ్ అనుగ్రహం పట్ల నిరాశ చెందరు." [24]

فَلَمَّا دَخَلُوْا عَلَيْهِ قَالُوْا يٰۤاَيُّهَا الْعَزِيْزُ مَسَّنَا وَاَهْلَنَا الضُّرُّ وَجِئْنَا بِبِضَاعَةٍ مُّزْجٰىةٍ فَاَوْفِ لَنَا الْكَيْلَ وَتَصَدَّقْ عَلَيْنَا ؕ اِنَّ اللّٰهَ يَجْزِى الْمُتَصَدِّقِيْنَ ﴿88﴾

88. వారు అతని (యూసుఫ్) దగ్గరకు (**మరల**) వచ్చి [25] అన్నారు: "ఓ సర్దార్ ('అ'జీ'జ్)! మేము మా కుటుంబంవారు చాలా ఇబ్బందులకు గురి అయ్యాము. మరియు మేము చాలా తక్కువ సామగ్రి తెచ్చాము, కాని మాకు పూర్తి సామగ్రిని (ధాన్యాన్ని) దాన-ధర్మ రూపంలోనైనా సరే ఇవ్వండి. నిశ్చయంగా, అల్లాహ్ దానధర్మాలు చేసే వారికి మంచి ప్రతిఫలం ఇస్తాడు."

قَالَ هَلْ عَلِمْتُمْ مَّا فَعَلْتُمْ بِيُوْسُفَ وَاَخِيْهِ اِذْ اَنْتُمْ جٰهِلُوْنَ ﴿89﴾

89. (యూసుఫ్) అడిగాడు: "అజ్ఞానంలో పడి మీరు యూసుఫ్ మరియు అతని సోదరునితో ఎలా వ్యవహరించారో మీకు గుర్తుందా?"

قَالُوْۤا ءَاِنَّكَ لَاَنْتَ يُوْسُفُ ؕ قَالَ اَنَا يُوْسُفُ وَهٰذَاۤ اَخِىْ قَدْ مَنَّ اللّٰهُ عَلَيْنَا ؕ اِنَّهٗ مَنْ يَّتَّقِ وَيَصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ﴿90﴾

90. వారన్నారు: "ఏమిటి? వాస్తవానికి నీవే యూసుఫ్‌వా?" అతను జవాబిచ్చాడు: "నేనే యూసుఫ్‌ను మరియు ఇతడు (బిన్-యామిన్) నా సోదరుడు. నిశ్చయంగా అల్లాహ్ మమ్మల్ని అనుగ్రహించాడు. నిశ్చయంగా, ఎవరైతే దైవభీతి కలిగివుండి, సహనంతో ఉంటారో, అలాంటి సజ్జనుల ప్రతిఫలాన్ని అల్లాహ్ ఎన్నడూ వృథాచేయడు."

قَالُوْا تَاللّٰهِ لَقَدْ اٰثَرَكَ اللّٰهُ عَلَيْنَا وَاِنْ كُنَّا لَخٰطِـِٕيْنَ ﴿91﴾

91. వారన్నారు: "అల్లాహ్ సాక్షిగా! వాస్తవంగా, అల్లాహ్ నీకు మాపై ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. మరియు నిశ్చయంగా, మేము అపరాధులము!"

---

24) చూడండి, 15:56.
25) ధాన్యం కొరకు, ఇది వారి **మూడవ** ఈజిప్టు ప్రయాణం.

قَالَ لَا تَثۡرِيۡبَ عَلَيۡكُمُ الۡيَوۡمَ ؕ
يَغۡفِرُ اللّٰهُ لَـكُمۡ ۚ وَهُوَ اَرۡحَمُ
الرّٰحِمِيۡنَ ﴿۹۲﴾

92. (యూసుఫ్) అన్నాడు: "ఈ రోజు మీపై ఎలాంటి నిందలేదు. [26] అల్లాహ్ మిమ్మల్ని క్షమించుగాక! ఆయన కరుణించేవారిలో అందరి కంటే ఉత్తమమైన కారుణ్యమూర్తి!

اِذۡهَبُوۡا بِقَمِيۡصِىۡ هٰذَا فَاَلۡقُوۡهُ عَلٰى
وَجۡهِ اَبِىۡ يَاۡتِ بَصِيۡرًا ۚ وَاۡتُوۡنِىۡ
بِاَهۡلِكُمۡ اَجۡمَعِيۡنَ ﴿۹۳﴾

93. "మీరు నా ఈ చొక్కా తీసుకొని పోయి దానిని నా తండ్రి ముఖం మీద వేయండి. అతనికి దృష్టి వస్తుంది. మరియు మీరు మీ కుటుంబంవారి నందరినీ నా వద్దకు తీసుకొనిరండి."

وَلَمَّا فَصَلَتِ الۡعِيۡرُ قَالَ اَبُوۡهُمۡ اِنِّىۡ
لَاَجِدُ رِيۡحَ يُوۡسُفَ لَوۡلَاۤ اَنۡ
تُفَنِّدُوۡنِ ﴿۹۴﴾

94. ఆ బిడారం (ఈజిప్టు నుండి) బయలు దేరగానే వారి తండ్రి అన్నాడు: " నాకు మతి భ్రమించిందని, మీరు అనుకోరంటే! నిశ్చయంగా, నాకు యూసుఫ్ సువాసన వస్తోంది."

قَالُوۡا تَاللّٰهِ اِنَّكَ لَفِىۡ ضَلٰلِكَ
الۡقَدِيۡمِ ﴿۹۵﴾

95. (అతని దగ్గర ఉన్న వారు) అన్నారు: "అల్లాహ్ సాక్షి! నిశ్చయంగా, నీవు నీ పూర్వపు పొరపాటులోనే (భ్రమలోనే) పడి ఉన్నావు."

فَلَمَّاۤ اَنۡ جَآءَ الۡبَشِيۡرُ اَلۡقٰهُ عَلٰى
وَجۡهِهٖ فَارۡتَدَّ بَصِيۡرًا ۚ قَالَ اَلَمۡ اَقُلۡ
لَّـكُمۡ ۚ اِنِّىۡۤ اَعۡلَمُ مِنَ اللّٰهِ مَا لَا
تَعۡلَمُوۡنَ ﴿۹۶﴾

96. ఆ తరువాత శుభవార్త తెలిపేవాడు వచ్చి, (యూసుఫ్ చొక్కాను) అతని ముఖం మీద వేయగానే అతని దృష్టి తిరిగి వచ్చేసింది. (అప్పుడు) అతను అన్నాడు: "ఏమీ నేను మీతో అనలేదా? 'మీకు తెలియనిది నాకు అల్లాహ్ ద్వారా తెలుస్తుందని?' "

قَالُوۡا يٰۤاَبَانَا اسۡتَغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَاۤ اِنَّا
كُنَّا خٰطِـئِيۡنَ ﴿۹۷﴾

97. వారన్నారు: "ఓ మా నాన్నా! మా పాపాల క్షమాపణకై (అల్లాహ్‌ను) ప్రార్థించు. నిశ్చయంగా, మేము అపరాధులము."

قَالَ سَوۡفَ اَسۡتَغۡفِرُ لَـكُمۡ رَبِّىۡ ؕ
اِنَّهٗ هُوَ الۡغَفُوۡرُ الرَّحِيۡمُ ﴿۹۸﴾

98. అతను అన్నాడు: "మిమ్మల్ని క్షమించమని నేను నా ప్రభువును ప్రార్థించ గలను. నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత!"

---

26) ఏవిధంగానైతే యూసుఫ్ ('అ.స.) తనను చంపగోరి బావిలో పడవేసిన తన సోదరులను క్షమించారో! అదేవిధంగా మక్కహ్ విజయం రోజు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అ.స.) తనను చంపగోరిన, తన తెగవారైన, మక్కహ్ ఖురైషులను క్షమించారు.

فَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰٓى اِلَيْهِ اَبَوَيْهِ وَقَالَ ادْخُلُوْا مِصْرَ اِنْ شَآءَ اللّٰهُ اٰمِنِيْنَ ﴿٩٩﴾

99. తరువాత వారందరూ యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు, అతను తన తల్లిదండ్రులకు [27] తన వద్ద స్థానమిచ్చి అన్నాడు: "ఈజిప్టులో ప్రవేశించండి. అల్లాహ్ కోరితే మీకు సుఖశాంతులు దొరుకుతాయి."

وَرَفَعَ اَبَوَيْهِ عَلَى الْعَرْشِ وَخَرُّوْا لَهٗ سُجَّدًا ۚ وَقَالَ يٰٓاَبَتِ هٰذَا تَاْوِيْلُ رُءْيَايَ مِنْ قَبْلُ ۫ قَدْ جَعَلَهَا رَبِّيْ حَقًّا ۗ وَقَدْ اَحْسَنَ بِيْٓ اِذْ اَخْرَجَنِيْ مِنَ السِّجْنِ وَجَآءَ بِكُمْ مِّنَ الْبَدْوِ مِنْۢ بَعْدِ اَنْ نَّزَغَ الشَّيْطٰنُ بَيْنِيْ وَبَيْنَ اِخْوَتِيْ ۗ اِنَّ رَبِّيْ لَطِيْفٌ لِّمَا يَشَآءُ ۗ اِنَّهٗ هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ﴿١٠٠﴾

100. మరియు అతను తన తల్లిదండ్రులను సింహాసనం మీద కూర్చొబెట్టుకున్నాడు. మరియు వారందరూ అతని ముందు సాష్టాంగపడ్డారు. [28] మరియు (యూసుఫ్) అన్నాడు: "ఓ నా తండ్రీ! నేను పూర్వం కన్న కల యొక్క భావం ఇదే కదా! నా ప్రభువు వాస్తవంగా దానిని సత్యంచేసి చూపాడు. మరియు వాస్తవంగా నన్ను చెరసాల నుండి బయటికి తీసి కూడా నాకు ఎంతో మేలు చేశాడు; నాకూ మరియు నా సోదరుల మధ్య షై'తాను విరోధం కలిగించిన తరువాత (ఇప్పుడు) మిమ్మల్ని పల్లె (ఎడారి) నుండి (ఇక్కడకు) తెచ్చాడు.[29] నిశ్చయంగా నా ప్రభువు సూక్ష్మగ్రాహి, తాను కోరినది యుక్తితో

---

27) యూసుఫ్ ('అ.స.) మరియు బిన్యామీన్ తల్లి **రాచెల్** (Rachel), బిన్యామీన్ పుట్టిన తరువాత మరణించింది. కావున ఇక్కడ అతని తండ్రితో పాటు వచ్చిన ఆమె అతని తల్లి చెల్లెలు. తల్లి మరణించిన తరువాత య'అఖూబ్ ('అ.స.) ఆమె చెల్లెను వివాహమాడారని, కొందరు వ్యాఖ్యాతలు అంటారు. (*ఫ'త్హ్ అల్-ఖదీర్*). కాని ఇమామ్ **ఇబ్నె-జరీర్ 'తబరీ** (ర'హ్మ) అభిప్రాయమేమిటంటే, యూసుఫ్ ('అ.స.) తల్లి బ్రతికి ఉండెను. ఆమె తన భర్తవెంట వచ్చింది. (ఇబ్నె-కసీ'ర్)

28) ఈ సాష్టాంగం ఒకరి పట్ల ఉన్న గౌరవాన్ని చూపటానికి చేసింది. ఈ విధంగా గౌరవం చూపడం య'అఖూబ్ ('అ.స.) *షరీయత్‌లో* అనుమతించబడి వుండెను. కాని ము'హమ్మద్ ('స'అ.స.) *షరీయత్‌లో* గౌరవార్థం కూడా ఎవరిముందైనా సాష్టాంగం చేయటం ధర్మసమ్మతం కాదు.

29) ఈజిప్టుతో పోల్చితే ఆ కాలంలో **కానాన్** ఒక ఎడారి మాదిరిగానే ఉండెను. *అల్-బద్వు:* ఎడారి, (చూ. 12:100); *అల్-బాదు:* ఎడారివాసుడు, (చూ. 22:25); *బాదూన్ బ.వ:* ఎడారి వాసులు (చూ. 33:20). *అల్-అ'అరాబ్,* అంటే, కూడా ఎడారివాసులు (*బద్దూ,* చూ. 9:90).

నెరవేర్చుతాడు. నిశ్చయంగా, ఆయన సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు. (1/4)

رَبِّ قَدْ اٰتَيْتَنِيْ مِنَ الْمُلْكِ وَعَلَّمْتَنِيْ مِنْ تَاْوِيْلِ الْاَحَادِيْثِ ۚ فَاطِرَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ اَنْتَ وَلِيّٖ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ تَوَفَّنِيْ مُسْلِمًا وَّاَلْحِقْنِيْ بِالصّٰلِحِيْنَ ﴿١٠١﴾

101. * "ఓ నా ప్రభూ! నీవు నాకు వాస్తవంగా రాజ్యాధికారాన్ని ప్రసాదించావు మరియు నాకు స్వప్న నిర్వచన జ్ఞానాన్ని కూడా ప్రసాదించావు. నీవే భూమ్యాకాశాలకు మూలాధారుడవు. మరియు ఇహ-పర లోకాలలో నీవే నా సంరక్షకుడవు. నీకు విధేయునిగా (ముస్లింగా) ఉన్న స్థితిలోనే నన్ను మరణింపజేయి. మరియు నన్ను సద్వర్తనులలో చేర్చు."

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ۚ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ اَجْمَعُوْٓا اَمْرَهُمْ وَهُمْ يَمْكُرُوْنَ ﴿١٠٢﴾

102. (ఓ ప్రవక్తా!) మేము నీకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింపజేసిన ఈ గాథ అగోచర విషయాలలోనిది. ఎందుకంటే, వారందరూ కలసి కుట్రలు పన్ని, నిర్ణయాలు చేసినప్పుడు, నీవు అక్కడ వారితో బాటు లేవు. [30]

وَمَآ اَكْثَرُ النَّاسِ وَلَوْ حَرَصْتَ بِمُؤْمِنِيْنَ ﴿١٠٣﴾

103. మరియు నీవు ఎంతకోరినా, వీరిలో చాలా మంది విశ్వసించే వారు కారు. [31]

---

30) ఇక్కడ అల్లాహ్ (సు.త.) విశదీకరించేది ఏమిటంటే, కొందరు సత్య-తిరస్కారులు నింద మోపి నట్లు ఈ విషయాలు ము'హమ్మద్ ('స'అ.స.) ఎవరితోనో విని నేర్చుకున్నవి కావు. ఎందుకంటే ఇవి క్రైస్తవుల మరియు యూదుల కథలకు భిన్నంగా ఉన్నాయి. ఇంకా అల్లాహ్ (సు.త.) ఇక్కడ సాక్ష్యమిస్తున్నాడు: "ఇవి దైవప్రవక్త ('స'అ.స.)కు వ'హీ ద్వారా తెలుపు తున్నాను," అని. మరొక విషయం ఏమిటంటే ప్రవక్తలకు ('అ.స.లకు) అల్లాహ్ (సు.త.) తెలిపినది తప్ప, అగోచరవిషయాల జ్ఞానం ఉండదు. ఇంకా ఇతర చోట్లలో కూడా అల్లాహ్ (సు.త.) అన్నాడు: "మేము తెలిపినది తప్ప ఓ ము'హమ్మద్ ('స'అ.స.)! నీకు అగోచర విషయాల జ్ఞానం లేదు." (చూ. 3:17, 44; 28:45-46; 38:69-70).

31) అల్లాహ్ (సు.త.) తన ప్రవక్తల ద్వారా, ప్రజలకు గడిచిన వారి వృత్తాంతాలు తెలిపి గుణపాఠం నేర్చుకొని, **సత్య-ధర్మం** (ఇస్లాం) మీద ఉండాలని బోధించాడు. అయినా ప్రజలు వాటిని కేవలం కాలక్షేపానికి మాత్రమే విన్నట్లు వింటున్నారు. గుణపాఠం నేర్చుకొని సత్య ధర్మాన్ని అవలంబించేవారు తక్కువే!

وَمَا تَسْـَٔلُهُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ ؕ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ﴿١٠٤﴾

104. మరియు నీవు వారిని దీని (హితబోధ) కొరకు ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటంలేదు. ఇది సర్వలోకాలవారికి కేవలం ఒక హితబోధ మాత్రమే.

وَكَاَيِّنْ مِّنْ اٰيَةٍ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ يَمُرُّوْنَ عَلَيْهَا وَهُمْ عَنْهَا مُعْرِضُوْنَ ﴿١٠٥﴾

105. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఎన్ని సూచనలను వారు చూస్తూ ఉన్నారు. అయినా వారు (వాటిని గమనించ లేక) వాటి నుండి ముఖం త్రిప్పుకుంటు న్నారు.

وَمَا يُؤْمِنُ اَكْثَرُهُمْ بِاللّٰهِ اِلَّا وَهُمْ مُّشْرِكُوْنَ ﴿١٠٦﴾

106. మరియు వారిలో చాలా మంది అల్లాహ్ ను విశ్వసించి కూడా, ఆయనకు సాటి కల్పించే వారున్నారు.[32]

اَفَاَمِنُوْٓا اَنْ تَاْتِيَهُمْ غَاشِيَةٌ مِّنْ عَذَابِ اللّٰهِ اَوْ تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿١٠٧﴾

107. ఏమిటి? అల్లాహ్ శిక్ష తమను క్రమ్ముకోకుండా, వారు సురక్షితంగా ఉండ గలరని, లేదా వారికి తెలియకుండానే అకస్మాత్తుగా ప్రళయం రాదని వారు నిశ్చింతగా ఉన్నారా?

قُلْ هٰذِهٖ سَبِيْلِىْٓ اَدْعُوْٓا اِلَى اللّٰهِ ۚ عَلٰى بَصِيْرَةٍ اَنَا وَمَنِ اتَّبَعَنِىْ ؕ وَسُبْحٰنَ اللّٰهِ وَمَآ اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٨﴾

108. (ఓ ప్రవక్తా!) వారితో అను: "ఇదే నా మార్గం. నేనూ మరియు నన్ను అనుసరించే వారూ, నిశ్చిత జ్ఞానంతో మిమ్మల్ని అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాము. మరియు అల్లాహ్ పరమ పవిత్రుడు మరియు నేను ఆయనకు సాటికల్పించే వారిలోని వాడనుకాను!"

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا رِجَالًا نُّوْحِىْٓ اِلَيْهِمْ مِّنْ اَهْلِ الْقُرٰى ؕ

109. మరియు మేము నీ కంటే పూర్వం దివ్యజ్ఞానం (వ'హీ) ఇచ్చి పంపిన వారందరూ **పురుషులే**, [33] వారూ **నగరవాసులలోని**

---

32) చాలా మంది *ముష్రిక్‌లు* భూమ్యాకాశాల సృష్టికర్త మరియు పోషకుడు, అయిన అల్లాహ్ (సు.త.)ను మాత్రమే నమ్ముతారు. అయినా తమ ఆరాధనాలలో ఆయనకు సాటి కల్పిస్తారు. దర్గాలకు పోయి మన్నతులు చేసేవారి విషయం కూడా ఇలాంటిదే.

33) ఇక్కడ, ప్రవక్తలందరూ పురుషులే, అని విశదీకరించబడింది. స్త్రీలకు ప్రవక్త పదవి ఇవ్వబడలేదు. మరొక విషయం విశదమయ్యేది ఏమిటంటే, ప్రవక్తలందరూ *అహ్లల్*

اَفَلَمۡ يَسِيۡرُوۡا فِى الۡاَرۡضِ فَيَنۡظُرُوۡا
كَيۡفَ كَانَ عَاقِبَةُ الَّذِيۡنَ مِنۡ
قَبۡلِهِمۡ‌ ؕ وَلَدَارُ الۡاٰخِرَةِ خَيۡرٌ لِّلَّذِيۡنَ
اتَّقَوۡا‌ ؕ اَفَلَا تَعۡقِلُوۡنَ ﴿۱۰۹﴾

వారే. ఏమీ? వీరు భూమిలో సంచారం చేయలేదా, తమ పూర్వీకుల గతి ఏమయిందో చూడటానికి? దైవభీతి గల వారికి పరలోకవాసమే ఎంతో మేలైనది. ఏమీ? మీరిది అర్థంచేసుకోలేరా?

حَتّٰۤى اِذَا اسۡتَيۡـَٔسَ الرُّسُلُ وَظَنُّوۡۤا
اَنَّهُمۡ قَدۡ كُذِبُوۡا جَآءَهُمۡ نَصۡرُنَا ۙ
فَنُجِّىَ مَنۡ نَّشَآءُ‌ ؕ وَلَا يُرَدُّ بَاۡسُنَا
عَنِ الۡقَوۡمِ الۡمُجۡرِمِيۡنَ ﴿۱۱۰﴾

110. తుదకు ప్రవక్తలు నిరాశులయ్యారు మరియు వారు వాస్తవానికి (ప్రజల ద్వారా) అబద్ధీకులని తిరస్కరించబడ్డారని భావించి నప్పుడు వారికి (ప్రవక్తలకు) మా సహాయం లభించింది కాబట్టి మేము కోరిన వాడు రక్షించ బడ్డాడు. మరియు మా శిక్ష అపరాధులైన జాతి వారిపై నుండి తొలగింపబడదు.

لَقَدۡ كَانَ فِىۡ قَصَصِهِمۡ عِبۡرَةٌ
لِّاُولِى الۡاَلۡبَابِ‌ ؕ مَا كَانَ حَدِيۡثًا
يُّفۡتَرٰى وَلٰـكِنۡ تَصۡدِيۡقَ الَّذِىۡ
بَيۡنَ يَدَيۡهِ وَتَفۡصِيۡلَ كُلِّ شَىۡءٍ
وَّهُدًى وَّرَحۡمَةً لِّقَوۡمٍ يُّؤۡمِنُوۡنَ ﴿۱۱۱﴾

111. వాస్తవానికి, వారి గాథలలో బుద్ధి మంతులకు గుణపాఠముంది. ఇది (ఈ *ఖుర్ఆన్*) కల్పిత గాథ కాదు. కాని ఇది ఇంత వరకు వచ్చిన గ్రంథాలలో **మిగిలివున్న సత్యాన్ని ధృవీకరిస్తుంది** మరియు ప్రతి విషయాన్ని వివరిస్తుంది. మరియు ఇది విశ్వసించే వారికి మార్గదర్శిని మరియు కారుణ్యం కూడాను.

*****

ఖురా' - నగరవాసులే కాని *అహ్‌లల్ బాదియహ్* - సహరావాసులు (పల్లెటూరువాసులు) కారు.

***

13. సూరహ్ అర్-ర'అద్

سُوۡرَةُ الرَّعۡدِ

ర'అదున్: **ఉరుము**, మేఘగర్జన, లేక పిడుగు. ఈ *సూరహ్* **మదీనహ్**లో అవతరింపజేయ బడింది. అల్లాహ్ (సు.త.) ఆదేశం: *"నిశ్చయంగా, ఒక జాతివారు తమ స్థితిని తాము మార్చుకో నంతవరకు, అల్లాహ్ వారి స్థితిని మార్చడు!"* (*ఆయత్* 13:11). **43** *ఆయాతులున్న* ఈ *సూరహ్* పేరు **13**వ *ఆయత్* నుండి తీసుకోబడింది. ఈ **6** *సూరాహ్*లలో **(10-15)** ఇది **4** వది.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمّٓرٰ ۚ تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ ؕ وَالَّذِىۡۤ
اُنۡزِلَ اِلَيۡكَ مِنۡ رَّبِّكَ الۡحَـقُّ وَلٰـكِنَّ
اَكۡثَرَ النَّاسِ لَا يُؤۡمِنُوۡنَ ①

1. *అలిఫ్-<u>లామ్</u>-<u>మీమ్</u>-రా.* ఇవి ఈ గ్రంథ (ఖుర్ఆన్) *ఆయాతులు.* మరియు ఇది నీ ప్రభువు తరఫు నుండి, నీపై అవతరింప జేయబడిన సత్యం! అయినా చాలా మంది విశ్వసించటం లేదు.

اَللّٰهُ الَّذِىۡ رَفَعَ السَّمٰوٰتِ بِغَيۡرِ
عَمَدٍ تَرَوۡنَهَا ثُمَّ اسۡتَوٰى عَلَى
الۡعَرۡشِ وَسَخَّرَ الشَّمۡسَ وَالۡقَمَرَ ؕ
كُلٌّ يَّجۡرِىۡ لِاَجَلٍ مُّسَمًّى ؕ يُدَبِّرُ
الۡاَمۡرَ يُفَصِّلُ الۡاٰيٰتِ لَعَلَّكُمۡ
بِلِقَآءِ رَبِّكُمۡ تُوۡقِنُوۡنَ ②

2. మీరు చూస్తున్నారు కదా! ఆకాశాలను స్తంభాలు లేకుండా నిలిపిన ఆయన, అల్లాహ్‌యే! ఆ తరువాత ఆయన, తన సింహాస నాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు. మరియు ఆయన సూర్య-చంద్రులను తన నియమానికి బద్ధులుగా చేశాడు. ప్రతి ఒక్కటీ తన నిర్ణీతకాలంలో (తన పరిధిలో) పయనిస్తూ ఉంటుంది. [1] ఆయన అన్ని వ్యవహారాలను నడిపిస్తూ, తన సూచనలను వివరిస్తున్నాడు; (ఈ విధంగానైనా) మీరు మీ ప్రభువును కలుసుకోవలసి ఉందనే విషయాన్ని నమ్మాలని!

وَهُوَ الَّذِىۡ مَدَّ الۡاَرۡضَ وَجَعَلَ
فِيۡهَا رَوَاسِىَ وَاَنۡهٰرًا ؕ وَمِنۡ كُلِّ
الثَّمَرٰتِ جَعَلَ فِيۡهَا زَوۡجَيۡنِ

3. మరియు ఆయనే భూమిని విశాలంగా చేసి దానిలో స్థిరమైన పర్వతాలను మరియు నదులను నెలకొల్పాడు. అందులో ప్రతి రకమైన ఫలాన్ని, రెండేసి (ఆడ-మగ)

---

1) చూడండి, 36:38, 39 మరియు 7:54.

జతలుగా చేశాడు. [2] ఆయనే రాత్రిని పగటి మీద కప్పుతాడు. నిశ్చయంగా వీటన్నింటిలో ఆలోచించేవారి కొరకు సూచనలు ఉన్నాయి.

اثْنَيْنِ يُغْشِى الَّيْلَ النَّهَارَ ۗ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ③

4. మరియు భూమిలో వేర్వేరు రకాల (నేలలు) ఒక దాని కొకటి ప్రక్క-ప్రక్కన ఉన్నాయి. మరియు ద్రాక్ష తోటలు, పంట పొలాలు మరియు ఖర్జూరపు చెట్లు, కొన్ని గుచ్ఛలు (శాఖలు) గానూ మరికొన్ని గుచ్ఛలు లేకుండానూ (ఒక్కొక్కటి గానూ) ఉన్నాయి.[3] వాటన్నిటికీ ఒకే నీరు పారు తుంది, కాని తినటానికి వాటి రుచులు, ఒకటి మరొక దాని కంటే ఉత్తమమైనదిగా ఉన్నట్లు మేము చేశాము. నిశ్చయంగా, వీటన్నింటిలో అర్థం చేసుకోగల వారి కొరకు ఎన్నో సూచనలు ఉన్నాయి. [4] **(3/8)**

وَفِى الْاَرْضِ قِطَعٌ مُّتَجٰوِرٰتٌ وَّجَنّٰتٌ مِّنْ اَعْنَابٍ وَّزَرْعٌ وَّنَخِيْلٌ صِنْوَانٌ وَّغَيْرُ صِنْوَانٍ يُّسْقٰى بِمَآءٍ وَّاحِدٍ وَنُفَضِّلُ بَعْضَهَا عَلٰى بَعْضٍ فِى الْاُكُلِ ۗ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ④

5. * ఇది నీకు ఆశ్చర్యకరంగా ఉంటే, వారి ఈ మాట అంతకంటే ఆశ్చర్యకరమైనది: "ఏమి? మేము మట్టిగా మారిపోయిన తరువాత కూడా వాస్తవంగా మరల క్రొత్తగా సృష్టించబడతామా?" అలాంటి వారే తమ ప్రభువును తిరస్కరించిన వారు. అలాంటి వారి మెడలలో సంకెళ్ళు వేయబడి ఉంటాయి.[5] మరియు అలాంటి వారే నరకవాసులు. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు.

وَاِنْ تَعْجَبْ فَعَجَبٌ قَوْلُهُمْ ءَاِذَا كُنَّا تُرٰبًا ءَاِنَّا لَفِىْ خَلْقٍ جَدِيْدٍ ۬ؕ اُولٰٓئِكَ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ ۚ وَاُولٰٓئِكَ الْاَغْلٰلُ فِىْٓ اَعْنَاقِهِمْ ۚ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ⑤

6. మరియు వారు మేలుకు ముందు కీడును (తెమ్మని) నిన్ను తొందర పెడుతున్నారు. [6] మరియు వారికి పూర్వం

وَيَسْتَعْجِلُوْنَكَ بِالسَّيِّئَةِ قَبْلَ الْحَسَنَةِ وَقَدْ خَلَتْ مِنْ قَبْلِهِمُ

---

2) వృక్ష కోటిలో కూడా ఆడ-మగ అంతరం ఉంది. సాధారణంగా ఆడ-మగ అంగాలు ఒకే పువ్వులో ఉంటాయి. ఉ: మామిడి. కొన్ని ఒకే వృక్షం మీద వేర్వేరు పువ్వులలో ఉంటాయి. ఉ: దోసతీగ. మరికొన్ని వేర్వేరు వృక్షాలపై ఉంటాయి. ఉదా: ఖర్జూరపు చెట్లు.
3) కొన్ని చెట్లు ఒకే కాండం గలవి. మరికొన్ని శాఖలు గలవి ఉన్నాయి.
4) చూడండి, 6:99 మరియు 141.
5) చూడండి, 34:33, 36:8.
6) చూడండి, 6:57-58; 8:32.

الْمَثُلٰتُ ؕ وَاِنَّ رَبَّكَ لَذُوْ مَغْفِرَةٍ لِّلنَّاسِ عَلٰى ظُلْمِهِمْ ۚ وَاِنَّ رَبَّكَ لَشَدِيْدُ الْعِقَابِ ⑥

అనేక ఉదాహరణలు (శిక్షలు) గడిచాయి. మరియు వారు దుర్మార్గానికి పాల్పడి నప్పటికీ, [7] నీ ప్రభువు ప్రజల యెడల క్షమాశీలుడుగా ఉంటాడు. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు శిక్షించటంలో కూడా చాలా కఠినుడు. [8]

وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَاۤ اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ اِنَّمَاۤ اَنْتَ مُنْذِرٌ وَّلِكُلِّ قَوْمٍ هَادٍ ⑦

7. మరియు సత్య తిరస్కారులు అంటున్నారు: "అతనిపై అతని ప్రభువు తరఫు నుండి ఏదైనా ఒక అద్భుత సంకేతం (మహిమ) ఎందుకు అవతరింపజేయ బడలేదు?" [9] వాస్తవానికి నీవు కేవలం హెచ్చరిక చేసేవాడవు మాత్రమే! మరియు ప్రతి జాతికి ఒక మార్గదర్శకుడు వచ్చి ఉన్నాడు.[10]

اَللّٰهُ يَعْلَمُ مَا تَحْمِلُ كُلُّ اُنْثٰى وَمَا تَغِيْضُ الْاَرْحَامُ وَمَا تَزْدَادُ ؕ وَكُلُّ شَيْءٍ عِنْدَهٗ بِمِقْدَارٍ ⑧

8. అల్లాహ్‌కు, ప్రతి స్త్రీ తన గర్భంలో దాల్చేది[11] మరియు **గర్భకాలపు** హెచ్చు తగ్గులు [12] కూడా బాగా తెలుసు. ప్రతి దానికి ఆయన దగ్గర ఒక పరిమాణం (నిర్ణయించ బడి) ఉంది.

عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْكَبِيْرُ الْمُتَعَالِ ⑨

9. ఆయన అగోచర మరియు గోచర విషయాలన్నింటినీ ఎరిగినవాడు. ఘనుడు, (మహోన్నతుడు)[13] సర్వోన్నతుడు. [14]

---

7) చూడండి, 35:45.

8) చూడండి, 6:47; 7:167; 15:49-50, 10:11.

9) చూడండి, 6:7,111; 10:96-97 మరియు 13:31.

10) చూడండి, 35:24, 6:131.

11) *తహ్మిలు:* Bear, Carry, అంటే కలిగి ఉండు, సహించు, మోయు, వహించు, భరించు, పెట్టుకొను. ఇక్కడ స్త్రీ గర్భంలో ఉన్న శిశువు యొక్క స్వభావం, లక్షణాలు, అదృష్టం, వయస్సు అని అర్థం.

12) *తగీదుల్ అర్హామ్:* Fall short, Absorb, అంటే గర్భకాలపు హెచ్చుతగ్గులు.

13) **అల్-కబీర్ (38): *The Greatest,* ఘనుడు**, మహనీయుడు [=**అల్-అజీమ్ (34), సర్వోత్తముడు**] The Incomparably Great, మహత్త్వం, ప్రభావం, ప్రతాపం గలవాడు, గొప్పదనానికి సరోవరం. ఇవి అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు. చూ. 22:62, 31:30.

سَوَآءٌ مِّنۡكُمۡ مَّنۡ اَسَرَّ الۡقَوۡلَ وَمَنۡ جَهَرَ بِهٖ وَمَنۡ هُوَ مُسۡتَخۡفٍۢ بِالَّيۡلِ وَسَارِبٌۢ بِالنَّهَارِ ⑩

10. మీలో ఒకడు తన మాటను రహస్యంగా చెప్పినా, లేక దానిని బహిరంగంగా చెప్పినా మరియు ఒకడు రాత్రి చీకటిలో దాగి ఉన్నా లేక పగటి వెలుగులో తిరుగుతూ ఉన్నా, (అల్లాహ్ దృష్టిలో) అంతా సమానమే (ఒకటే)! [15]

لَهٗ مُعَقِّبٰتٌ مِّنۡۢ بَيۡنِ يَدَيۡهِ وَمِنۡ خَلۡفِهٖ يَحۡفَظُوۡنَهٗ مِنۡ اَمۡرِ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا يُغَيِّرُ مَا بِقَوۡمٍ حَتّٰى يُغَيِّرُوۡا مَا بِاَنۡفُسِهِمۡ ؕ وَاِذَاۤ اَرَادَ اللّٰهُ بِقَوۡمٍ سُوۡٓءًا فَلَا مَرَدَّ لَهٗ ۚ وَمَا لَهُمۡ مِّنۡ دُوۡنِهٖ مِنۡ وَّالٍ ⑪

11. ప్రతివాని ముందూ వెనుకా ఆయన నియమించిన, ఒకరి వెంట ఒకరు వచ్చే [16] కావలివారు (దైవదూతలు) ఉన్నారు. వారు అల్లాహ్ ఆజ్ఞానుసారంగా అతనిని (మనిషిని) కాపాడుతూ ఉంటారు. నిశ్చయంగా ఒక జాతి వారు తమ స్థితిని తాము మార్చుకోనంత వరకు, అల్లాహ్ వారి స్థితిని మార్చడు.[17] అల్లాహ్ ఒక జాతి వారికి కీడు చేయదలిస్తే దానిని ఎవ్వరూ తొలగించ లేరు. మరియు వారికి ఆయన తప్ప మరొక స్నేహితుడు (ఆదుకునే వాడు) లేడు.

هُوَ الَّذِىۡ يُرِيۡكُمُ الۡبَرۡقَ خَوۡفًا وَّطَمَعًا وَّيُنۡشِئُ السَّحَابَ الثِّقَالَ ۚ ⑫

12. ఆయనే! మీకు భయం మరియు ఆశ కలిగించే మెరుపులను చూపుతున్నాడు. మరియు ఆయనే నీళ్ళతో బరువెక్కిన మేఘాలను పుట్టిస్తున్నాడు.

وَيُسَبِّحُ الرَّعۡدُ بِحَمۡدِهٖ وَالۡمَلٰۤـئِكَةُ مِنۡ خِيۡفَتِهٖ ۚ وَيُرۡسِلُ الصَّوَاعِقَ فَيُصِيۡبُ بِهَا مَنۡ يَّشَآءُ وَهُمۡ

13. ఉరుము ఆయనను స్తుతిస్తూ ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటుంది. దైవదూతలు కూడా ఆయన భయంతో (ఆయనను స్తుతిస్తూ ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు)![18] మరియు

---

14) **అల్-ముత'ఆలి (78):** ***The Sublime,* సర్వోన్నతుడు.** Most High, He who is higher than every (other) high one. అందరికంటే అత్యున్నతుడు. ఖుర్ఆన్‌లో ఇక్కడ మాత్రమే ఒకేసారి వచ్చింది. **అల్-అలియ్యు (37), మహోన్నతుడు,** చూ. 2:255. ఇవి అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు.

15) ఈ తాత్పర్యం జూనాగఢీ గారి అనువాదాన్ని అనుసరించి ఉంది. అంటే అల్లాహ్ (సు.త.)కు అంతా తెలుస్తుంది. ఆయన నుండి దాగింది ఏదీ లేదు.

16) అంటే ఎడతెగకుండా ఒకరి తరువాత ఒకరు రాత్రింబవళ్ళు కాపలా ఉంటారు.

17) చూడండి, 8:53.

18) చూడండి, 17:44.

يُجَادِلُوْنَ فِى اللّٰهِ ۚ وَهُوَ شَدِيْدُ الْمِحَالِ ⑬ ؕ

ఆయన పిడుగులను పంపి, వాటి ద్వారా తాను కోరిన వారిని శిక్షిస్తాడు. అయినా వీరు (సత్య-తిరస్కారులు) అల్లాహ్ ను గురించి వాదులాడుతున్నారు. మరియు ఆయన అద్భుత యుక్తిపరుడు. [19]

لَهٗ دَعْوَةُ الْحَقِّ ؕ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا يَسْتَجِيْبُوْنَ لَهُمْ بِشَىْءٍ اِلَّا كَبَاسِطِ كَفَّيْهِ اِلَى الْمَآءِ لِيَبْلُغَ فَاهُ وَمَا هُوَ بِبَالِغِهٖ ؕ وَمَا دُعَآءُ الْكٰفِرِيْنَ اِلَّا فِىْ ضَلٰلٍ ⑭

14. ఆయనను వేడుకోవటమే సత్యం. ఆయనను వదలి వారు ప్రార్థించేవి (ఇతర శక్తులు) వారికి ఏవిధమైన సమాధాన మివ్వలేవు. అది (వాటిని వేడుకోవడం): ఒకడు తన రెండుచేతులు నీటివైపుకు చాచి అది (నీరు) నోటిదాకా రావాలని ఆశించటమే! కాని అది అతని (నోటి వరకు) చేరదు కదా! (అలాగే) సత్య-తిరస్కారుల ప్రార్థనలన్నీ వ్యర్థమైపోతాయి.

وَلِلّٰهِ يَسْجُدُ مَنْ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ طَوْعًا وَّكَرْهًا وَّظِلٰلُهُمْ بِالْغُدُوِّ وَالْاٰصَالِ ⑮ السجدة

15. మరియు భూమ్యాకాశాలలో ఉన్న **ప్రతి వస్తువు** ఇష్టంగానో అయిష్టంగానో అల్లాహ్‌కు **సాష్టాంగం (సజ్దా)** చేస్తూ ఉంటుంది. మరియు వాటి నీడలు కూడా ఉదయం మరియు సాయంత్రం (సాష్టాంగం చేస్తూ ఉంటాయి). [20] (సజ్దా-2)

قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قُلِ اللّٰهُ ؕ قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖۤ اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ؕ قُلْ هَلْ يَسْتَوِى

16. ఇలా అడుగు: "భూమ్యాకాశాలకు ప్రభువు ఎవరు?" నీవే ఇలా జవాబివ్వు: "అల్లాహ్!" తరువాత ఇలా అను: "అయితే మీరు ఆయనను వదలి తమకుతాము మేలుగానీ, కీడుగానీ చేసుకోలేని వారిని, మీకు

---

19) *షదీదుల్-మి'హాల్:* ఖుర్ఆన్‌లో ఈ వాక్యం కేవలం ఇక్కడే **ఒకేసారి** వచ్చింది. *మి'హాల్:* Cotrivance, అంటే యుక్తి, కల్పన, తంత్రం, పన్నుగడ, కుట్ర, ఉపాయం మొదలైనవి. *షదీద్:* Severe, Strong శక్తివంతమైనది, కఠిన, తీవ్ర, దృఢ, బలం, అద్భుత, ఘనమైనది.

20) చూడండి, 16:48-49 మరియు 22:18. భూమి తన చుట్టూ తాను తిరగటం వల్ల రాత్రిం-బవళ్ళు వస్తాయి. సూర్య-చంద్రులు కూడా గమనంలో ఉన్నాయి. ఇదంతా అల్లాహ్ (సు.త.) ఆదేశంతో జరుగుతోంది. కాబట్టి నీడలు కూడా ఉదయం మరియు సాయంత్రం పొడుగ్గా ఉండి మధ్యాహ్నం చిన్నదవటం కూడా అల్లాహ్ (సు.త.) ఆదేశాలను అనుసరించటమే!

الْأَعْمَىٰ وَالْبَصِيرُ ۙ أَمْ هَلْ تَسْتَوِي
الظُّلُمَاتُ وَالنُّورُ ۗ أَمْ جَعَلُوا لِلَّهِ
شُرَكَاءَ خَلَقُوا كَخَلْقِهِ فَتَشَابَهَ
الْخَلْقُ عَلَيْهِمْ ۚ قُلِ اللَّهُ خَالِقُ كُلِّ
شَيْءٍ وَهُوَ الْوَاحِدُ الْقَهَّارُ ⑯

సహాయకులుగా (సంరక్షకులుగా) ఎన్ను కుంటారా?" ఇంకా ఇలా అడుగు: "ఏమీ? గ్రుడ్డివాడు మరియు చూడగలిగేవాడూ సమానులు కాగలరా? లేక అంధకారాలు మరియు వెలుగు సమానమేనా? లేక వారు అల్లాహ్‌కు సాటి-కల్పించిన వారు కూడా ఆయన సృష్టించి నట్లు ఏమైనా సృష్టించారా అందువలన సృష్టి విషయంలో వారికి సందేహం కలిగిందా?" వారితో అను: "అల్లాహ్‌యే ప్రతిదాని సృష్టికర్త.[21] మరియు ఆయన ఏకైకుడు, ప్రబలుడు (తన సృష్టిపై సంపూర్ణ అధికారం గలవాడు)."[22]

أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَالَتْ
أَوْدِيَةٌ بِقَدَرِهَا فَاحْتَمَلَ السَّيْلُ
زَبَدًا رَابِيًا ۚ وَمِمَّا يُوقِدُونَ عَلَيْهِ
فِي النَّارِ ابْتِغَاءَ حِلْيَةٍ أَوْ مَتَاعٍ
زَبَدٌ مِثْلُهُ ۚ كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ
الْحَقَّ وَالْبَاطِلَ ۚ فَأَمَّا الزَّبَدُ
فَيَذْهَبُ جُفَاءً ۖ وَأَمَّا مَا يَنْفَعُ
النَّاسَ فَيَمْكُثُ فِي الْأَرْضِ ۚ
كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ الْأَمْثَالَ ⑰

17. ఆయన (అల్లాహ్) ఆకాశం నుండి నీరు కురిపించగా (ఎండిపోయిన) సెలయేళ్ళు తమ తమ పరిమాణాలకు సరిపడేలా[23] ప్రవహించ సాగుతాయి. అప్పుడు వరద (ఉపరితలం మీద) నురుగులు ఉబ్బివస్తాయి. మరియు అగ్నిని రగిలించి నగలు, పాత్రలు చేసేటప్పుడు కూడా కరిగించే లోహాల మీద కూడా అదేవిధంగా నురుగులు వస్తాయి.[24] ఈ విధంగా అల్లాహ్ సత్యమేదో అసత్యమేదో పోల్చి వివరిస్తున్నాడు. ఎందుకంటే నురుగంతా ఎగిరిపోతుంది, కాని మానవులకు లాభదాయకమైనది భూమిలో మిగులు తుంది. ఈ విధంగా అల్లాహ్ ఉదాహరణలను వివరిస్తున్నాడు.[25]

---

21) **అల్-ఖాలిఖు (12): The Creator, సర్వ సృష్టికర్త.** అల్లాహ్ (సు.త.)యే ఏ నమూనా లేకుండా క్రొత్తగా సృష్టించేవాడు. ఆయన (సు.త.) ఏదైనా చేయటానికి పూనుకున్నప్పుడు దానిని: '**అయిపో**' అని ఆజ్ఞాపిస్తాడు. అంతే అది అయిపోతుంది. చూ. 6:102, 2:117.

22) అల్-వాహిద్ అల్-ఖహ్హార్‌లకు చూడండి, 12:39.

23) *బి ఖదరిహా*: తమ తమ పరిమాణాన్ని బట్టి పూర్తిగా నిండి.

24) పారే నీటిపై వచ్చే నురుగు గానీ, వెండి, బంగారు కరిగించినపుడు వచ్చే నురుగు గానీ, మాలిన్యాలే. అవి ఎగిరిపోతాయి. మరియు అసలే క్రింద మిగిలిపోతుంది.

25) చూడండి, 24:39-40.

لِلَّذِيْنَ اسْتَجَابُوْا لِرَبِّهِمُ الْحُسْنٰى ؕ وَالَّذِيْنَ لَمْ يَسْتَجِيْبُوْا لَهٗ لَوْ اَنَّ لَهُمْ مَّا فِى الْاَرْضِ جَمِيْعًا وَّمِثْلَهٗ مَعَهٗ لَافْتَدَوْا بِهٖ ؕ اُولٰٓئِكَ لَهُمْ سُوْٓءُ الْحِسَابِ ۙ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ؕ وَبِئْسَ الْمِهَادُ ⑱

18. తమ ప్రభువు సందేశాన్ని స్వీకరించిన వారికి మంచి ప్రతిఫలం ఉంటుంది. మరియు ఆయన సందేశాన్ని స్వీకరించని వారి దగ్గర భూమిలో ఉన్నదంతా మరియు దానితో పాటు దానికి సమానంగా ఉన్నా, వారు అదంతా పరిహారంగా ఇవ్వదలచుకున్నా (అది స్వీకరించబడదు). [26] అలాంటి వారి లెక్క దారుణంగా ఉంటుంది. మరియు వారి ఆశ్రయం నరకమే. మరియు అది ఎంతో దుర్భరమైన విరామ స్థలము. **(1/2)**

اَفَمَنْ يَّعْلَمُ اَنَّمَآ اُنْزِلَ اِلَيْكَ مِنْ رَّبِّكَ الْحَقُّ كَمَنْ هُوَ اَعْمٰى ؕ اِنَّمَا يَتَذَكَّرُ اُولُوا الْاَلْبَابِ ⑲

19. * ఏమీ? నీ ప్రభువు నుండి నీపై అవతరింప జేయబడినది (ఈ సందేశం) సత్యమని తెలుసుకున్నవాడు, గ్రుడ్డివానితో సమానుడా? నిశ్చయంగా, బుద్ధిమంతులే ఇది (ఈ విషయం) గ్రహించగలరు.

الَّذِيْنَ يُوْفُوْنَ بِعَهْدِ اللّٰهِ وَلَا يَنْقُضُوْنَ الْمِيْثَاقَ ⑳

20. వారే, ఎవరైతే అల్లాహ్‌తో చేసిన వాగ్దానం పూర్తిచేస్తారో మరియు తమ వాగ్దానాన్ని భంగపరచరో! [27]

وَالَّذِيْنَ يَصِلُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيَخْشَوْنَ رَبَّهُمْ وَيَخَافُوْنَ سُوْٓءَ الْحِسَابِ ㉑

21. మరియు ఎవరైతే అల్లాహ్ కలుపుమని ఆజ్ఞాపించిన వాటిని కలుపుతారో! [28] మరియు తమ ప్రభువుకు భయపడుతారో మరియు దారుణంగా (ఖచ్చితంగా) తీసుకో బడే లెక్కకు భయపడుతారో!

وَالَّذِيْنَ صَبَرُوا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِمْ وَاَقَامُوا الصَّلٰوةَ وَاَنْفَقُوْا مِمَّا

22. మరియు ఎవరైతే తమ ప్రభువు ప్రీతి కొరకు సహనం వహించి [29] మరియు నమా'జ్

---

26) చూడండి, 3:91; 10:54.
27) చూడండి, 5:1.
28) చూడండి, 8:75.
29) అల్లాహ్ (సు.త.) ఆజ్ఞను పాటించటం మరియు పాపాల నుండి తప్పించుకోవటం ఒక సహనం. మరియు బాధలలో, ఆపదలలో సహనంవహించటం రెండవది. సత్పురుషులు ఈ రెండు రకాల సహనాన్ని వహిస్తారు.

స్థాపించి [30] మరియు మేము ప్రసాదించిన ఉపాధి నుండి రహస్యంగా మరియు బహిరంగంగా (అల్లాహ్ మార్గంలో) ఖర్చు చేస్తూ, చెడును మంచి ద్వారా పారద్రోలుతూ ఉంటారో; [31] అలాంటి వారికే ఉత్తమ పరలోక గృహం ప్రతిఫలంగా ఉంటుంది.

رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً وَّيَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ اُولٰٓئِكَ لَهُمْ عُقْبَى الدَّارِ ﴿٢٢﴾

23. శాశ్వతంగా ఉండే ఉద్యానవనాలలో [32] వారు మరియు వారితో పాటు **సద్వర్తనులైన వారి తండ్రి-తాతలు వారి సహవాసులు** (*అ'జ్వాజ్*) మరియు వారి **సంతానం** కూడా **ప్రవేశిస్తారు.** [33] మరియు ప్రతి ద్వారం నుండి దైవదూతలు వారి (స్వాగతం) కొరకు వస్తారు.

جَنّٰتُ عَدْنٍ يَّدْخُلُوْنَهَا وَمَنْ صَلَحَ مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ وَالْمَلٰٓئِكَةُ يَدْخُلُوْنَ عَلَيْهِمْ مِّنْ كُلِّ بَابٍ ﴿٢٣﴾

24. (దైవదూతలు అంటారు): "మీ సహనానికి, ఫలితంగా ఇప్పుడు మీకు శాంతి కలుగుగాక (సలాం)! ఇక ఈ అంతిమ గృహం ఎంతో శ్రేష్ఠమైనది!"

سَلٰمٌ عَلَيْكُمْ بِمَا صَبَرْتُمْ فَنِعْمَ عُقْبَى الدَّارِ ﴿٢٤﴾

25. మరియు ఎవరైతే అల్లాహ్‌తో స్థిరమైన ఒడంబడిక చేసుకున్న పిదప దానిని భంగపరుస్తారో మరియు అల్లాహ్ స్థిరపరచమని ఆజ్ఞాపించిన దానిని త్రెంచుతారో మరియు భువిలో కల్లోలం రేకెత్తిస్తారో! వారే శాపానికి (బహిష్కారానికి) అర్హులు. మరియు వారి కొరకు బహుచెడ్డ నివాసం ఉన్నది.

وَالَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْ بَعْدِ مِيْثَاقِهٖ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيُفْسِدُوْنَ فِى الْاَرْضِ اُولٰٓئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوْٓءُ الدَّارِ ﴿٢٥﴾

26. అల్లాహ్ తాను కోరిన వారికి జీవనోపాధి పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు (తాను

اَللّٰهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ

---

30) *నమా'జ్* స్థాపించటం అంటే *నమా'జ్‌*ను దాని సమయంలో, భయభక్తులతో సరిగ్గా సలపటం.

31) వారు, ఎవరికైతే చెడు సంభవిస్తే దానికి బదులుగా మంచి చేస్తారో లేక మన్నించి సహనం వహిస్తారో. చూడండి, 41:34.

32) '**అద్నున్:** అంటే శాశ్వతమైన స్వర్గవనాలు.

33) చూడండి, 52:21.

وَيَقْدِرُ ؕ وَفَرِحُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا ؕ
وَمَا الْحَيٰوةُ الدُّنْيَا فِى الْاٰخِرَةِ اِلَّا
مَتَاعٌ ﴿٢٦﴾

కోరిన వారికి) **పరిమితం** చేస్తాడు.[34] మరియు వారు ఇహలోక జీవితంలో సంతోషంగా ఉన్నారు, కాని పరలోక జీవితం ముందు ఇహలోక జీవిత సుఖ సంతోషాలు తాత్కాలికమైనవే (తుచ్ఛమైనవే)!

وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَآ اُنْزِلَ
عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ اِنَّ اللّٰهَ
يُضِلُّ مَنْ يَّشَآءُ وَيَهْدِىْٓ اِلَيْهِ مَنْ
اَنَابَ ﴿٢٧﴾

27. మరియు సత్య-తిరస్కారులు: "అతని (ము'హమ్మద్) పై, అతని ప్రభువు తరఫు నుండి ఏదైనా ఒక మహిమ ఎందుకు అవతరింపజేయబడలేదు?"[35] అని అంటున్నారు. వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరిన వారిని మార్గ-భ్రష్టులుగా చేస్తాడు మరియు పశ్చాత్తాపపడి ఆయన వైపునకు తిరిగే వారికి సన్మార్గం చూపుతాడు."

اَلَّذِيْنَ اٰمَنُوْا وَتَطْمَئِنُّ قُلُوْبُهُمْ
بِذِكْرِ اللّٰهِ ؕ اَلَا بِذِكْرِ اللّٰهِ تَطْمَئِنُّ
الْقُلُوْبُ ﴿٢٨﴾

28. ఎవరైతే విశ్వసించారో, వారి హృదయాలు అల్లాహ్ ధ్యానం వలన తృప్తి పొందుతాయి. జాగ్రత్తగా వినండి! కేవలం అల్లాహ్ ధ్యానమే (స్మరణయే) హృదయాలకు తృప్తినిస్తుంది.

اَلَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
طُوْبٰى لَهُمْ وَحُسْنُ مَاٰبٍ ﴿٢٩﴾

29. విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి (ఇహలోకంలో) ఆనందం, సర్వసుఖాలు[36] మరియు (పరలోకంలో) మంచి గమ్యస్థానం ఉంటాయి.

كَذٰلِكَ اَرْسَلْنٰكَ فِىْٓ اُمَّةٍ قَدْ
خَلَتْ مِنْ قَبْلِهَآ اُمَمٌ لِّتَتْلُوَاْ
عَلَيْهِمُ الَّذِىْٓ اَوْحَيْنَآ اِلَيْكَ وَهُمْ

30. అందుకే (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను ఒక సమాజం వారి వద్దకు పంపాము – వాస్తవానికి వారికి పూర్వం ఎన్నో సమాజాలు గతించాయి – నీవు నీపై మేము అవతరింప

---

34) అల్లాహ్ (సు.త.) తాను కోరింది చేస్తాడు. ఇహలోకంలో పుష్కలంగా జీవనోపాధి ఉన్న వాడితో అల్లాహ్ (సు.త.) సంతోషపడ్డాడని మరియు ఇహలోక జీవితంలో కష్టాలో ఉన్నవాడితో అల్లాహ్ (సు.త.) సంతోషపడలేదని, దీని అర్థం కాదు. ఎవరికైనా అత్యధికంగా ధనసంపత్తులు ఇవ్వటం కేవలం అతనిని పరీక్షించటానికే! **సత్య-ధర్మం** మీద ఉండి సత్కార్యాలు చేసేవారే సాఫల్యం పొందుతారు.

35) చూడండి, 6:109.

36) '**తూబా:** అంటే స్వర్గంలో మంచి స్థానం మరియు దాని భోగభాగ్యాలు.

يَكۡفُرُوۡنَ بِالرَّحۡمٰنِ ؕ قُلۡ هُوَ رَبِّىۡ
لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ عَلَيۡهِ تَوَكَّلۡتُ وَاِلَيۡهِ
مَتَابِ ⑳

జేసిన దివ్యజ్ఞానం వారికి వినిపించటానికి! ఎందుకంటే వారు తమ అనంత కరుణా మయుణ్ణి తిరస్కరిస్తున్నారు. [37] వారితో అను: "ఆయనే నా ప్రభువు! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు! నేను ఆయననే నమ్ము కున్నాను. మరియు ఆయన వైపునకే నేను పశ్చాత్తాపంతో మరలిపోవలసి ఉన్నది."

وَلَوۡ اَنَّ قُرۡاٰنًا سُيِّرَتۡ بِهِ الۡجِبَالُ
اَوۡ قُطِّعَتۡ بِهِ الۡاَرۡضُ اَوۡ كُلِّمَ بِهِ
الۡمَوۡتٰى ؕ بَلۡ لِّلّٰهِ الۡاَمۡرُ جَمِيۡعًا ؕ
اَفَلَمۡ يَايۡــَٔسِ الَّذِيۡنَ اٰمَنُوۡۤا اَنۡ لَّوۡ
يَشَآءُ اللّٰهُ لَهَدَى النَّاسَ جَمِيۡعًا ؕ
وَلَا يَزَالُ الَّذِيۡنَ كَفَرُوۡا تُصِيۡبُهُمۡ
بِمَا صَنَعُوۡا قَارِعَةٌ اَوۡ تَحُلُّ قَرِيۡبًا

31. మరియు నిశ్చయంగా, (ఖుర్ఆన్‌ను) పఠించటం వలన కొండలు కదలించబడినా, లేదా దానివల్ల భూమి చీల్చబడినా లేదా దానివల్ల మృతులు మాట్లాడేటట్లు చేయ బడినా! (అవిశ్వాసులు దానిని విశ్వ సించరు). వాస్తవానికి సర్వ నిర్ణయాల అధికారం కేవలం అల్లాహ్‌కే చెందుతుంది.[38] ఏమీ? ఒకవేళ అల్లాహ్ కోరితే సర్వ మానవులకు సన్మార్గం చూపేవాడని తెలిసి కూడా విశ్వాసులు ఎందుకు ఆశ వదులు కుంటున్నారు? [39] మరియు అల్లాహ్

---

37) మక్కహ్ *ముష్రిక్‌లు, రహ్మాన్* శబ్దాన్ని తిరస్కరించే వారు. కావున **హుదైబియా** ఒప్పందం రోజు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అ.స.): "**బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్.**" అని ఒప్పందం వ్రాయించడం ప్రారంభించినప్పుడు, ఒప్పందం చేసుకోవడానికి వచ్చిన రాయబారి: "*అర్-రహ్మాన్ అర్-రహీమ్‌ను*" మేము ఎరుగము "*బిస్మిక అల్లాహుమ్మ*" అని వ్రాయాలి." అని పట్టు పట్టాడు. ఖతాదా (ర'ది. 'అ.) కథనం, 'స. బు'ఖారీ).

38) ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) అంటారు: 'ప్రతి దివ్యగ్రంథం ఖుర్ఆన్ అనబడుతుంది.' ఒక 'హదీస్' లో ఉంది: 'దావూద్ (అ.స.) పశువులను సిద్ధపరచమని ఆజ్ఞాపించి ఆ సమయంలో ఖుర్ఆన్ పఠనం పూర్తి చేసుకునే వారు.'('స. బు'ఖారీ, *కితాబ్ అల్-అంబియా, బాబె ఖౌల్* అల్లాహ్ (సు.త.):*'వ ఆతైనా దావూద జబూరా.'* ఇక్కడ ఖుర్ఆన్‌అంటే *జబూర్* అని అర్థం. ఈ వాక్యపు అర్థం ఏమిటంటే ఒకవేళ ఇంతకు పూర్వం దివ్యగ్రంథం చదువటం వలన కొండలు కదిలించ బడితే (పొడిపొడిగా మారిపోతే), లేక మృతులు మాట్లాడగలిగితే, ఈ ఖుర్ఆన్‌లో కూడా అటువంటి లక్షణాలున్నాయి. మరికొందరి అభిప్రాయం ఏమిటంటే, ఈ ఖుర్ఆన్‌లో ఇటువంటి విశేష లక్షణాలు ఉండినా, ఈ సత్యతిరస్కారులు దీనిని ఏ మాత్రమూ విశ్వసించేవారు కారు. ఎందుకంటే వారిని విశ్వాసులుగా చేయటం అల్లాహ్(సు.త.) పనే. **అల్లాహ్** (సు.త.) **ఎవ్వరినీ కూడా మార్చడు, ఎంతవరకైతే వారు తమను తాము మార్చుకోవటానికి ప్రయత్నించరో!**

39) చూడండి, 2:26-27 మరియు 6:149.

مِّنْ دَارِهِمْ حَتّٰى يَاْتِيَ وَعْدُ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ الْمِيْعَادَ ۝31

వాగ్దానం పూర్తి అయ్యే వరకు సత్య తిరస్కారంలో మునిగి ఉన్న వారిపై, వారి కర్మల ఫలితంగా, ఏదో ఒక ఆపద కలుగు తూనే ఉంటుంది. లేదా అది వారి ఇండ్ల సమీ పంలో పడుతూ ఉంటుంది. [40] నిశ్చయంగా, అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు.

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَاَمْلَيْتُ لِلَّذِيْنَ كَفَرُوْا ثُمَّ اَخَذْتُهُمْ ۫ فَكَيْفَ كَانَ عِقَابِ ۝32

32. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్త వానికి నీకు పూర్వం కూడా చాలా మంది ప్రవక్తలు పరిహసించబడ్డారు, కావున మొదట నేను సత్య-తిరస్కారులకు వ్యవధినిచ్చాను తరువాత వారినిపట్టుకున్నాను. (చూశారా!) నా ప్రతీకారం (శిక్ష) ఎలా ఉండిందో! [41]

اَفَمَنْ هُوَ قَآئِمٌ عَلٰى كُلِّ نَفْسٍۢ بِمَا كَسَبَتْ ۚ وَجَعَلُوْا لِلّٰهِ شُرَكَآءَ ؕ قُلْ سَمُّوْهُمْ ؕ اَمْ تُنَبِّـُٔوْنَهٗ بِمَا لَا يَعْلَمُ فِى الْاَرْضِ اَمْ بِظَاهِرٍ مِّنَ الْقَوْلِ ؕ بَلْ زُيِّنَ لِلَّذِيْنَ كَفَرُوْا مَكْرُهُمْ وَصُدُّوْا عَنِ السَّبِيْلِ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ هَادٍ ۝33

33. ఏమీ? ఆయన (అల్లాహ్) ప్రతి వ్యక్తి అర్జించే దానిని కనిపెట్టుకొని ఉండేవాడు (మరియు లాభ-నష్టాలు కలుగజేయలేని ఈ బూటక దైవాలు సరిసమానులా)? అయినా వారు అల్లాహ్‌కు భాగస్వాములు (సాటి) కల్పిస్తారు. వారితో ఇలా అను: "(నిజంగానే వారు అల్లాహ్ స్వయంగా నియమించుకున్న భాగస్వాములే అయితే) వారి పేర్లను తెలుపండి! లేక భూమిలో ఉన్నట్లు ఆయనకు తెలియని విషయాన్ని మీరు ఆయనకు తెలుపుతున్నారా? లేక మీరు ఇట్లే నోటికి వచ్చినట్లు వాగుతున్నారా?" [42] వాస్తవానికి, సత్యాన్ని తిరస్కరించే వారికి, వారి కుట్ర ఆకర్షణీయంగా చేయబడుతుంది.

---

40) చూడండి, 5:33.

41) 'హదీస్'లో కూడా ఉంది: 'అల్లాహ్ (సు.త.) దుర్మార్గులకు వ్యవధినిస్తూ పోతాడు, చివరకు వారిని శిక్షించటానికి పట్టుకున్నప్పుడు ఏ మాత్రమూ వదలడు.' దైవప్రవక్త ('స'అ.స.) ఇది వినిపించిన తరువాత, *ఆయత్* 11:102ను చదివి వినిపించారు. ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

42) మీరు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు. మీరు ఏ దేవతలనైతే ఆరాధిస్తున్నారో అవి మీకు కీడుగానీ, మేలుగానీ చేయలేవు. మీరు పిలిచేవి – వాటి పేర్లే. అవి మీరో లేక మీ తండ్రితాతలో ఇచ్చినవే. అవి మీ కల్పితదైవాలే. చూ. 53:23, 7:71 మరియు 12:40.

మరియు వారు రుజుమార్గం నుండి నిరోధించ బడ్డారు. మరియు అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదిలిన వానికి సన్మార్గం చూపేవాడు ఎవ్వడూ ఉండడు. [43]

لَهُمْ عَذَابٌ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَقُّ ۚ وَمَا لَهُمْ مِّنَ اللّٰهِ مِنْ وَّاقٍ ﴿٣٤﴾

34. వారికి ఇహలోక జీవితంలో శిక్ష వుంది. మరియు వారి పరలోక జీవిత శిక్ష ఎంతో కఠినమైనది. మరియు వారిని అల్లాహ్ (శిక్ష) నుండి రక్షించేవాడు ఎవ్వడూ ఉండడు.[44]

(5/8)

مَثَلُ الْجَنَّةِ الَّتِيْ وُعِدَ الْمُتَّقُوْنَ ۗ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۗ اُكُلُهَا دَآئِمٌ وَّظِلُّهَا ۗ تِلْكَ عُقْبَى الَّذِيْنَ اتَّقَوْا ۖ وَّعُقْبَى الْكٰفِرِيْنَ النَّارُ ﴿٣٥﴾

35. * దైవభీతి గలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గపు ఉదాహరణ ఇదే! దాని క్రింద సెలయేళ్ళు పారుతూ ఉంటాయి. [45] దాని ఫలాలు మరియు నీడ సదా ఉంటాయి.[46] దైవభీతి గలవారి అంతిమ ఫలితం ఇదే. మరియు సత్య-తిరస్కారుల అంతిమ ఫలితం నరకాగ్నియే!

وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَفْرَحُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمِنَ الْاَحْزَابِ مَنْ يُّنْكِرُ بَعْضَهٗ ۗ قُلْ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ اللّٰهَ وَلَآ اُشْرِكَ بِهٖ ۗ اِلَيْهِ اَدْعُوْا وَاِلَيْهِ مَاٰبِ ﴿٣٦﴾

36. మరియు (ఓ ప్రవక్తా!) ఎవరికైతే మేము (ముందు) గ్రంధాన్ని ఇచ్చామో! వారు నీపై అవతరింపజేయబడిన దాని (ఈ గ్రంథం) వలన సంతోషపడుతున్నారు. [47] మరియు వారిలోని కొన్ని వర్గాల వారు దానిలోని కొన్ని విషయాలను తిరస్కరించేవారు కూడా ఉన్నారు. [48] వారితో ఇలా అను: "నిశ్చయంగా, నేను అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని మరియు ఆయనకు సాటి

---

43) చూడండి, 5:41 మరియు 16:37.

44) ఈ ప్రపంచ శిక్ష (*అ'జాబ్*) పరలోక శిక్షకంటే చాలా తేలికైనది. ఈ ప్రపంచ శిక్ష తాత్కాలిక మైనది. పరలోక శిక్ష శాశ్వతమైనది. నరకాగ్ని, భూలోకాగ్నికంటే **69 రెట్లు** అధిక తీవ్రతగలది. ('స.ముస్లిం).

45) స్వర్గ-నరకాలు మానవుల జ్ఞానపరిధికి అగోచర విషయాలు. కావున వాటిని మానవులకు తెలిసిన ఉద్యానవనాలు మరియు అగ్నితో పోల్చి చెప్పబడుతోంది. చూడండి, 47:15.

46) "*జిల్లున్:* అర్థం కొరకు చూడండి, 4:57 చివరి భాగం.

47) వీరు ముస్లింలు.

48) వీరు క్రైస్తవులు, యూదులు మరియు *ముష్రిక్‌లు.*

(భాగ-స్వాములను) కల్పించరాదని ఆజ్ఞా పించబడ్డాను. నేను మిమ్మల్ని ఆయన వైపునకే ఆహ్వానిస్తున్నాను మరియు గమ్యస్థానం కూడా ఆయన వద్దనే ఉంది!"

37. మరియు ఈ విధంగా మేము అరబ్బీ భాషలో మా శాసనాన్ని అవతరింప జేశాము.[49] ఇక నీవు ఈ జ్ఞానం వచ్చిన తరువాత కూడా వారి కోరికలను అనుసరిస్తే, అల్లాహ్ నుండి నిన్ను రక్షించేవాడు గానీ, కాపాడేవాడు గానీ ఎవ్వడూ ఉండడు.

وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ حُكْمًا عَرَبِيًّا ؕ وَلَئِنِ اتَّبَعْتَ اَهْوَآءَهُمْ بَعْدَ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ مِنَ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا وَاقٍ ۧ ﴿37﴾

38. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి మేము నీకు పూర్వం అనేక ప్రవక్తలను పంపాము మరియు వారికి భార్యా పిల్లలను ప్రసాదించాము.[50] అల్లాహ్ అనుమతి లేకుండా, ఏ అద్భుత సంకేతాన్ని (స్వయంగా) తెచ్చి చూపే శక్తి ఏ ప్రవక్తకూ లేదు.[51] ప్రతి వాగ్దానానికి (విషయానికి) వ్రాయబడిన ఒక ఆదేశం (శాసనం) ఉంది.[52]

وَلَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ وَجَعَلْنَا لَهُمْ اَزْوَاجًا وَّذُرِّيَّةً ؕ وَمَا كَانَ لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ بِاٰيَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ لِكُلِّ اَجَلٍ كِتَابٌ ﴿38﴾

39. అల్లాహ్ తానుకోరిన దానిని రద్దు చేస్తాడు మరియు (తాను కోరిన దానిని)

يَمْحُوا اللّٰهُ مَا يَشَآءُ وَيُثْبِتُ ۖۚ وَعِنْدَهٗۤ اُمُّ الْكِتٰبِ ﴿39﴾

---

49) చూడండి, 14:4 మరియు 12:2 ప్రతి **ప్రవక్త** ('అ.స.) పై **అతని ప్రజల కొరకు ఆ ప్రాంతపు భాషలోనే దివ్యగ్రంథం అవతరింపజేయబడింది**, వారు దానిని సులభంగా అర్థం చేసుకోవాలని. ఈ **ఖుర్ఆన్ దైవప్రవక్త ము'హమ్మద్** ('స'అ.స.)పై **సర్వలోకాల వారి కొరకు, అవతరింపజేయబడిన అంతిమ దివ్యగ్రంథం**. చూడండి, 7:158.

50) చూడండి, 25:7 దైవప్రవక్తలు (అలైహిమ్ స.) అందరూ మానవులే. వారికి కుటుంబం ఉండేది. వారికి భార్యా-పిల్లలుండిరి. వారు సాధారణ మానవులవలే తినేవారు, త్రాగేవారు, ప్రజలతో కలిసి మెలిసి తిరిగేవారు. కాని వారిపై దివ్యజ్ఞానం (వ'హీ) వస్తూ ఉండేది. దానిని వారు ఉన్నది ఉన్నట్టుగా పూర్తిగా ప్రజలకు వినిపించి **సత్య-ధర్మం** వైపునకు ఆహ్వానించే వారు. ఒకవేళ వారు దైవదూతలైతే వారికెలా సంతానం మరియు కుటుంబం ఉంటాయి?

51) అద్భుత సంకేతాల శక్తి కేవలం అల్లాహ్ (సు.త.)కే ఉంది. ఆయన అనుమతి లేనిదే ఏ ప్రవక్త ('అ.స.) కూడా వాటిని చూపలేడు. అల్లాహ్ (సు.త.) తన ఇష్టప్రకారం తాను అవసరం అనుకున్నప్పుడు వాటిని చూపుతాడు. చూడండి, 6:109.

52) అల్లాహ్ (సు.త.) యొక్క ప్రతి వాగ్దానానికి ఒక సమయం నియమించబడిఉంది. అల్లాహ్ (సు.త.) ఆ సమయం వచ్చే వరకు ప్రజలకు వ్యవధినిస్తాడు. అది వచ్చిన తరువాత దానిని ఎవ్వరూ ఆపలేరు. అల్లాహ్ (సు.త.) తన వాగ్దానం పూర్తిచేసి తీరుతాడు. దీని మరొక తాత్పర్యం: '**ప్రతి యుగానికి ఒక గ్రంథం ఉంది.**'

స్థిరపరుస్తాడు. [53] మరియు మూల గ్రంధం (*ఉమ్ముల్ కితాబ్*) [54] ఆయన దగ్గరే ఉంది.

وَاِنْ مَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِىْ نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ وَعَلَيْنَا الْحِسَابُ ﴿٤٠﴾

40. మరియు (ఓ ప్రవక్తా!) మేము వారికి చేసిన వాగ్దానాలలో కొన్నింటిని నీకు చూపినా, లేదా (వాటిని చూపక ముందు) నిన్ను మరణింపజేసినా, నీ బాధ్యత కేవలం (మా సందేశాన్ని) అందజేయటమే! మరియు లెక్కతీసుకోవటం కేవలం మాపని.

اَوَلَمْ يَرَوْا اَنَّا نَاْتِى الْاَرْضَ نَنْقُصُهَا مِنْ اَطْرَافِهَا ؕ وَاللّٰهُ يَحْكُمُ لَا مُعَقِّبَ لِحُكْمِهٖ ؕ وَهُوَ سَرِيْعُ الْحِسَابِ ﴿٤١﴾

41. ఏమీ? వాస్తవానికి మేము భూమిని అన్ని వైపుల నుండి తగ్గిస్తూవస్తున్నామనేది వారు చూడటం లేదా? [55] మరియు అల్లాహ్‌యే ఆజ్ఞ ఇస్తాడు! ఆయన ఆజ్ఞను మార్చేవాడు ఎవ్వడూ లేడు. మరియు ఆయన లెక్కతీసుకోవటంలో అతి శీఘ్రుడు.

وَقَدْ مَكَرَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَلِلّٰهِ الْمَكْرُ جَمِيْعًا ؕ يَعْلَمُ مَا تَكْسِبُ كُلُّ نَفْسٍ ؕ وَسَيَعْلَمُ الْكُفّٰرُ لِمَنْ عُقْبَى الدَّارِ ﴿٤٢﴾

42. మరియు వాస్తవానికి వారికి పూర్వం ఉన్నవారు కూడా కుట్రలు పన్నారు. కాని, కుట్రలన్నీ అల్లాహ్‌కే చెందినవి. ప్రతిప్రాణి సంపాదించేది ఆయనకు తెలుసు. మరియు (మేలైన) అంతిమ (పరలోక) నివాసం ఎవరిదో సత్య-తిరస్కారులు తెలుసుకుంటారు.

وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَسْتَ مُرْسَلًا ؕ قُلْ كَفٰى بِاللّٰهِ شَهِيْدًاۢ بَيْنِىْ وَبَيْنَكُمْ ۙ وَمَنْ عِنْدَهٗ عِلْمُ الْكِتٰبِ ﴿٤٣﴾

43. మరియు (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారులు నీతో అంటున్నారు: "నీవు సందేశహరుడవు కావు!" వారితో అను: "నాకూ-మీకూ మధ్య అల్లాహ్ సాక్ష్యమే చాలు! మరియు వారి (సాక్ష్యం), ఎవరికైతే గ్రంధ జ్ఞానం ఉందో!" [56]

*****

---

53) చూడండి, 2:106.

54) చూడండి, 43:4 మరియు 85:22. *ఉమ్ముల్-కితాబ్* అంటే *లౌహె మ'హ్ఫూ''జ్* - సురక్షితమైన ఫలకంలోఉన్న మూలగ్రంథం. అంటే యథాస్థితిలో, భద్రంగా ఉంచబడిన గ్రంథం.

55) అంటే, 'అరేబియా భూభాగం, రోజురోజుకు ముష్రికుల కొరకు తగ్గుతూ పోవడం మరియు *ముస్లింలు* దానిని ఆక్రమించుకోవడం వారు (*ముష్రికులు*) చూడటంలేదా?

56) అంటే, *ఇస్లాం* స్వీకరించిన 'అబ్దుల్లాహ్ బిన్-సలాం మరియు సల్మాన్ ఫారసీ (ర'ది.'అన్హుమ్)ల వంటి యూదుల మరియు క్రైస్తవుల సాక్ష్యం అన్నమాట! ***

14. సూరహ్ ఇబ్రాహీమ్

سُورَةُ إِبْرَاهِيمَ

ఇబ్రాహీమ్ ('అ.స.) మక్కహ్ ముకర్రమహ్ కొరకు చేసిన *దు'ఆ* (*ఆయాత్‌లు* 35-41), ఈ *సూరహ్* యొక్క మూల భాగం. ఇ'త్ఖాన్ ప్రకారం ఇది *సూరహ్ నూ'హ్* (71) తరువాత అవత రింపజేయబడింది. దివ్య సందేశాలు ప్రజలను అంధకారాల నుండి వెలుగులోకి తీసుకురావటానికి అవతరింపజేయబడ్డాయి. ఇతర దివ్య గ్రంథాలు తమ ప్రవక్తలపై తమ కాలపు ప్రజల కొరకు వచ్చాయి, కాని **దివ్య ఖుర్ఆన్ సర్వ లోకవాసుల కొరకు అవతరింపజేయబడిందని,** అల్లాహ్ (సు.త) మొదటి మరియు **52**వ ఆయత్‌లలో వ్యక్తం చేశాడు. **52** ఆయాతులున్న ఈ సూరహ్ పేరు **35**వ ఆయత్‌లో ఉంది. ఇది చివరి **మక్కహ్** కాలపు **6 (10-15)** సూరాహ్‌లలో **5**వది.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓرٰ ۚ كِتٰبٌ اَنۡزَلۡنٰهُ اِلَيۡكَ لِتُخۡرِجَ النَّاسَ مِنَ الظُّلُمٰتِ اِلَى النُّوۡرِ ۙ بِاِذۡنِ رَبِّهِمۡ اِلٰى صِرَاطِ الۡعَزِيۡزِ الۡحَمِيۡدِ ۙ ①

1. *అలిఫ్-లామ్-రా.* (ఇది) ఒక దివ్యగ్రంథం. దీనిని మేము, ప్రజలను – వారి ప్రభువు అనుమతితో – అంధకారాల నుండి వెలుతురులోకి, [1] సర్వ శక్తిమంతుడు, సర్వ స్తోత్రాలకు అర్హుడైన (అల్లాహ్) మార్గం వైపునకు తీసుకు రావటానికి (ఓ ము'హమ్మద్!) నీపై అవతరింపజేశాము.

اللّٰهِ الَّذِىۡ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ ؕ وَوَيۡلٌ لِّلۡكٰفِرِيۡنَ مِنۡ عَذَابٍ شَدِيۡدِ ۙ ②

2. ఆయనే అల్లాహ్! ఆకాశాలలో ఉన్నదీ మరియు భూమిలో ఉన్నదీ సర్వమూ ఆయనకే చెందుతుంది! మరియు సత్య-తిరస్కారులకు కఠిన శిక్ష వల్ల తీవ్రమైన దుఃఖం (వ్యధ) కలుగు తుంది.

اِلَّذِيۡنَ يَسۡتَحِبُّوۡنَ الۡحَيٰوةَ الدُّنۡيَا عَلَى الۡاٰخِرَةِ وَيَصُدُّوۡنَ عَنۡ سَبِيۡلِ اللّٰهِ وَيَبۡغُوۡنَهَا عِوَجًا ؕ اُولٰٓئِكَ فِىۡ ضَلٰلٍۢ بَعِيۡدٍ ③

3. ఎవరైతే పరలోక జీవితం కంటే, ఇహలోక జీవితానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, (ప్రజలను) అల్లాహ్ మార్గం నుండి ఆటంకపరుస్తూ, దానిని వక్రమైనదిగా చూపగోరుతారో! అలాంటి వారే మార్గభ్రష్టత్వంలో చాలా దూరం వెళ్ళిపోయిన వారు.

---

1) చూడండి, 57:9 మరియు 2:257.

وَمَآ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا بِلِسَانِ قَوْمِهٖ لِيُبَيِّنَ لَهُمْ ؕ فَيُضِلُّ اللّٰهُ مَنْ يَّشَآءُ وَيَهْدِىْ مَنْ يَّشَآءُ ؕ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ④

4. మరియు మేము ప్రతి ప్రవక్తను, అతని జాతివారి భాషలోనే పంపాము; అతను వారికి స్పష్టంగా బోధించటానికి. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వంలో వదులుతాడు. మరియు తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. [2] మరియు ఆయన సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَآ اَنْ اَخْرِجْ قَوْمَكَ مِنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ۙ وَذَكِّرْهُمْ بِاَيّٰىمِ اللّٰهِ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ⑤

5. మరియు వాస్తవానికి మేము మూసాను, మా సూచన (ఆయాత్) లతో పంపుతూ: "నీవు నీ జాతి వారిని అంధకారాల నుండి వెలుతురు వైపునకు తెచ్చి, వారికి అల్లాహ్ దినాలను జ్ఞాపకం చేయించు."[3] అని అన్నాము. నిశ్చయంగా, ఇందులో సహన శీలులకు కృతజ్ఞులకు ఎన్నో సూచన లున్నాయి. [4]

وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهِ اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ اَنْجٰىكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْٓءَ الْعَذَابِ وَيُذَبِّحُوْنَ اَبْنَآءَكُمْ وَيَسْتَحْيُوْنَ نِسَآءَكُمْ ؕ وَفِىْ ذٰلِكُمْ بَلَآءٌ مِّنْ رَّبِّكُمْ عَظِيْمٌ ⑥

6. మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు: "అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహా లను జ్ఞాపకం చేసుకోండి. ఆయన మీకు *ఫిర్'ఔన్* జాతి వారి నుండి విముక్తి కలిగించాడు. వారు మిమ్మల్ని తీవ్రమైన శిక్షలకు గురిచేస్తూ ఉండేవారు, మీ కుమారులను వధించి, మీకుమార్తెలను (స్త్రీలను) బ్రతుకనిచ్చేవారు.[5] మరియు

2) ఎవడు మార్గభ్రష్టుడవుతాడో మరియు ఎవడు సన్మార్గంపై ఉంటాడో అల్లాహ్ (సు.త.)కు తెలుసు. కాబట్టి ఆయన వారిని వారి పరిస్థితులలో వదలుతాడు. అల్లాహ్ (సు.త.) బల వంతంగా ఎవరినీ కూడా మార్గభ్రష్టులుగాగానీ, సన్మార్గులుగా గానీ చేయడు. చూ.16:93.

3) *అయ్యామిల్లాహ్*: అంటే *ఇస్రాయీ'ల్* సంతతివారిపై అల్లాహుత'ఆలా చేసిన అనుగ్రహాలు మరియు వారిపై పడ్డ శిక్షలు.

4) సహనం వహించి కృతజ్ఞతలు తెలిపే వారికి చాలా లాభాలుంటాయి. దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: 'అల్లాహ్ (సు.త.) తన దాసుని కొరకు ఎట్టి పరిస్థితిని ఏర్పరచినా అది అతని మేలుకే! అతనికి కష్టాలు కలిగిస్తే, వాటిని అతడు సహించితే అతని మేలుకే! లేక అతనికి సుఖసంతోషాలు ప్రసాదిస్తే అతడు దానికి తన ప్రభువుకు కృతజ్ఞతలు చూపాలి.' ('స. ముస్లిం).

5) చూడండి, 2:49.

అందులో మీకు, మీ ప్రభువు తరఫునుండి ఒక గొప్ప పరీక్ష ఉన్నది."

وَاِذۡ تَاَذَّنَ رَبُّكُمۡ لَئِنۡ شَكَرۡتُمۡ لَاَزِيۡدَنَّكُمۡ وَلَئِنۡ كَفَرۡتُمۡ اِنَّ عَذَابِىۡ لَشَدِيۡدٌ ⑦

7. మరియు మీ ప్రభువు ప్రకటించింది (జ్ఞాపకం చేసుకోండి): "మీరు కృతజ్ఞులైతే! నేను మిమ్మల్ని ఎంతో అధికంగా అనుగ్రహిస్తాను. [6] కాని ఒకవేళ మీరు కృతఘ్నులైతే! నిశ్చయంగా నా శిక్ష ఎంతో కఠినమైనది." [7]

وَقَالَ مُوۡسٰٓى اِنۡ تَكۡفُرُوۡۤا اَنۡتُمۡ وَمَنۡ فِى الۡاَرۡضِ جَمِيۡعًا ۙ فَاِنَّ اللّٰهَ لَغَنِىٌّ حَمِيۡدٌ ⑧

8. మరియు మూసా ఇలా అన్నాడు: "ఒకవేళ మీరు మరియు భూమిలో నున్న వారందరూ సత్య-తిరస్కారానికి పాల్పడితే! తెలుసుకోండి నిశ్చయంగా, అల్లాహ్ స్వయం సమృద్ధుడు, సర్వ స్తోత్రాలకు అర్హుడు (ప్రశంసనీయుడు)."

اَلَمۡ يَاۡتِكُمۡ نَبَؤُا الَّذِيۡنَ مِنۡ قَبۡلِكُمۡ قَوۡمِ نُوۡحٍ وَّعَادٍ وَّثَمُوۡدَ ۛ وَالَّذِيۡنَ مِنۡۢ بَعۡدِهِمۡ ۛ لَا يَعۡلَمُهُمۡ اِلَّا اللّٰهُ ؕ جَآءَتۡهُمۡ رُسُلُهُمۡ بِالۡبَيِّنٰتِ فَرَدُّوۡۤا اَيۡدِيَهُمۡ فِىۡۤ اَفۡوَاهِهِمۡ وَقَالُوۡۤا اِنَّا كَفَرۡنَا بِمَاۤ اُرۡسِلۡتُمۡ بِهٖ وَاِنَّا لَفِىۡ شَكٍّ مِّمَّا تَدۡعُوۡنَنَاۤ اِلَيۡهِ مُرِيۡبٍ ⑨

9. ఏమీ? పూర్వం గతించిన, ప్రజల గాథలు మీకు చేరలేదా? *నూ'హ్*, *'ఆద్* మరియు *స'మూద్* జాతివారి మరియు వారి తరువాత వచ్చిన వారి (గాథలు)? వారి గురించి అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఎరుగరు! వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొనివచ్చినపుడు, వారు తమ నోళ్ళలో తమ చేతులు పెట్టుకొని [8] ఇలా అన్నారు: "నిశ్చయంగా, మేము మీతో పంపబడిన సందేశాన్ని తిరస్కరిస్తున్నాము. మరియు నిశ్చయంగా, మీరు దేని వైపునకైతే మమ్మల్ని ఆహ్వానిస్తున్నారో, దాని గురించి మేము తీవ్రమైన సందేహంలో పడివున్నాము." [9] (3/4)

---

6) అల్లాహుత'ఆలా మీకు ప్రసాదించిన దానికి మీరు కృతజ్ఞులైతే ఆయన మరింత ప్రసాదిస్తాడు.

7) కృతఘ్నులను అల్లాహుత'ఆలా కఠినంగా శిక్షిస్తాడు.

8) చూడండి, 3:119, కోపంతో తమ చేతులను కొరుక్కుంటూ అన్నారు. (షౌకాని, 'తబరీ, ర. 'అలైహిమ్).

9) చూడండి, 11:62 ఇదే విధమైన ఆశ్చర్యం, 'సాలి'హ్ ('అ.స.) యొక్క ప్రజలు సూచించారు. ప్రతి కాలపు ప్రజలు అల్లాహ్ (సు.త.)ను నిరాకరించారు లేదా ఆయనకు సిఫారసుదారులను లేక భాగస్వాములను కల్పించారు.

10. * వారి ప్రవక్తలు (వారితో) ఇలా అన్నారు: "ఏమీ? ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించిన, అల్లాహ్‌ను గురించి (మీకు) సందేహం ఉందా? ఆయన మీ పాపాలను క్షమించటానికి మరియు మీకు ఒక నిర్ణీతకాలం వరకు వ్యవధి నివ్వటానికి మిమ్మల్ని పిలుస్తున్నాడు!"[10] వారన్నారు: "మీరు కూడా మా వంటి మానవులే మీరు మా తండ్రి-తాతలు ఆరాధిస్తూ వచ్చిన (ధైవాల) ఆరాధన నుండి మమ్మల్ని ఆపాలనుకుంటున్నారా? అయితే స్పష్టమైన ప్రమాణం ఏదైనా తీసుకురండి." [11]

قَالَتْ رُسُلُهُمْ اَفِي اللّٰهِ شَكٌّ فَاطِرِ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يَدْعُوْكُمْ لِيَغْفِرَ لَكُمْ مِّنْ ذُنُوْبِكُمْ وَيُؤَخِّرَكُمْ اِلٰۤى اَجَلٍ مُّسَمًّى ؕ قَالُوْۤا اِنْ اَنْتُمْ اِلَّا بَشَرٌ مِّثْلُنَا ؕ تُرِيْدُوْنَ اَنْ تَصُدُّوْنَا عَمَّا كَانَ يَعْبُدُ اٰبَآؤُنَا فَاْتُوْنَا بِسُلْطٰنٍ مُّبِيْنٍ ⑩

11. వారి ప్రవక్తలు వారితో (ఇంకా) ఇలా అన్నారు: "నిశ్చయంగా మేము మీ వంటి మానవులం మాత్రమే! కాని అల్లాహ్ తన దాసులలో తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు. మరియు – అల్లాహ్ అనుమతిస్తేనే తప్ప – మీ కొరకు ప్రమాణం తీసుకు రావటమనేది మా వశంలో లేదు. మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదనే దృఢనమ్మకం ఉంచుకోవాలి. [12]

قَالَتْ لَهُمْ رُسُلُهُمْ اِنْ نَّحْنُ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ وَلٰكِنَّ اللّٰهَ يَمُنُّ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَمَا كَانَ لَنَاۤ اَنْ نَّاْتِيَكُمْ بِسُلْطٰنٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ⑪

12. "మరియు మేము అల్లాహ్ మీద నమ్మకం ఎందుకు ఉంచుకోరాదు? వాస్తవానికి ఆయనే మాకు సన్మార్గపు దారులను చూపాడు. మరియు మేము నిశ్చయంగా, మీరు పెట్టే బాధలను సహనంతో భరిస్తాము. మరియు నమ్మకం గలవారు, కేవలం అల్లాహ్ మీదే దృఢనమ్మకం ఉంచుకోవాలి!"

وَمَا لَنَاۤ اَلَّا نَتَوَكَّلَ عَلَى اللّٰهِ وَقَدْ هَدٰىنَا سُبُلَنَا ؕ وَلَنَصْبِرَنَّ عَلٰى مَاۤ اٰذَيْتُمُوْنَا ؕ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ⑫

13. మరియు సత్య-తిరస్కారులు తమ ప్రవక్తలతో అన్నారు: "మీరు మా మతంలోకి

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لِرُسُلِهِمْ

---

10) అద్భుత సూచనలైతే ప్రవక్తల ద్వారా చూపబడతాయి. కాని వారు, తాము కోరిన అద్భుత సూచనలు చూపమని కోరారు.
11) చూడండి, 13:31 చివరి భాగం.
12) చూడండి, 7:75 మరియు 13:43.

లَنُخْرِجَنَّكُم مِّنْ أَرْضِنَآ أَوْ لَتَعُودُنَّ فِى مِلَّتِنَا ۚ فَأَوْحَىٰٓ إِلَيْهِمْ رَبُّهُمْ لَنُهْلِكَنَّ ٱلظَّٰلِمِينَ ⑬

తిరిగి రాకపోతే మేము తప్పకుండా మిమ్మల్ని మా దేశం నుండి వెళ్ళ గొడ్తాము."[13] అప్పుడు వారి ప్రభువు వారికి ఇలా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాడు: "మేము ఈ దుర్మార్గులను తప్పక నాశనంచేస్తాము. [14]

وَلَنُسْكِنَنَّكُمُ ٱلْأَرْضَ مِنۢ بَعْدِهِمْ ۚ ذَٰلِكَ لِمَنْ خَافَ مَقَامِى وَخَافَ وَعِيدِ ⑭

14. "మరియు వారి తరువాత ఆ భూమి మీద మిమ్మల్ని నివసింపజేస్తాము. [15] ఇది నా సాన్నిధ్యంలో నిలవటానికి (లెక్క చెప్పటానికి) భయపడే వానికి మరియు నా హెచ్చరికకు (శిక్షకు) భయపడేవానికి (నా వాగ్దానం)." [16]

وَٱسْتَفْتَحُوا۟ وَخَابَ كُلُّ جَبَّارٍ عَنِيدٍ ⑮

15. మరియు వారు తీర్పు కోరారు [17] మరియు నిర్దయుడూ, [18] (సత్య) విరోధి అయిన ప్రతివాడూ నాశనమయ్యాడు.

مِّن وَرَآئِهِۦ جَهَنَّمُ وَيُسْقَىٰ مِن مَّآءٍ صَدِيدٍ ⑯

16. అతని వెనుక నరకం అతనికై వేచి ఉంటుంది మరియు అక్కడ చిక్కని చీములాంటి నీరు త్రాగటానికి ఇవ్వబడుతుంది.[19]

يَتَجَرَّعُهُۥ وَلَا يَكَادُ يُسِيغُهُۥ وَيَأْتِيهِ ٱلْمَوْتُ مِن كُلِّ مَكَانٍ وَمَا هُوَ بِمَيِّتٍ ۖ وَمِن وَرَآئِهِۦ عَذَابٌ غَلِيظٌ ⑰

17. దానిని అతడు గుటకలు-గుటకలుగా బలవంతంగా గొంతులోకి దింపటానికి ప్రయత్నిస్తాడు, కాని దానిని మ్రింగలేడు. అతనికి ప్రతివైపు నుండి మరణం ఆసన్న మవుతుంది, కాని అతడు మరణించలేడు.

---

13) చూడండి, 7:88-89 అక్కడ ఇదే ప్రశ్న షు'ఐబ్ ('అ.స.) ముందు పెట్టబడింది.
14) చూడండి, 37:171-173.
15) చూడండి, 21:105.
16) చూడండి, 79:40-41; మరియు 55:46.
17) ఈ కోరిక సత్య-తిరస్కారులది కూడా కావచ్చు. చూడండి, 8:19, 32. లేదా ప్రవక్తలది కూడా కావచ్చు. ఒకవేళ ఈ కోరిక ప్రవక్తలది అయితే: 'మరియు వారు (ప్రవక్తలు తమ ప్రభువు) సహాయాన్ని (విజయాన్ని) కోరారు. మరియు నిర్దయుడు... నాశన మయ్యాడు.' అని చదవబడుతుంది.
18) *జబ్బారున్:* Insolent, Compeller, Ferocious, Irresistible, బలవంతం, లేక నిర్బంధం చేసేవాడు, నిరంకుశుడు, నిర్దయుడు, క్రూరుడు.
19) చూడండి, 6:70.

మరియు అతని వెనుక దుర్భరమైన శిక్ష వేచి ఉంటుంది.

18. తమ ప్రభువును తిరస్కరించిన వారి కర్మలను, తుఫాను దినమున పెనుగాలి ఎగురవేసే బూడిదతో పోల్చవచ్చు. [20] వారు తమ కర్మలకు ఎలాంటి ప్రతిఫలం పొందలేరు. ఇదే మార్గ భ్రష్టత్వంలో చాలా దూరం పోవటం. [21]

19. ఏమీ? నిశ్చయంగా, అల్లాహ్ భూమ్యా-కాశాలను సత్యంతో సృష్టించాడని నీకు తెలియదా? [22] ఆయన కోరితే మిమ్మల్ని నశింపజేసి, మరొక క్రొత్త సృష్టిని తేగలడు! [23]

20. మరియు అలా చేయటం అల్లాహ్‌కు కష్టమైన పని కాదు.

21. మరియు వారందరూ అల్లాహ్ ముందు హాజరు పరచబడినప్పుడు, (ఇహలోకంలో) బలహీనులుగా ఉన్న వారు, గొప్పవారిగా ఉన్న వారితో అంటారు: "వాస్తవానికి ప్రపంచంలో మేము మిమ్మల్ని అనుసరించాము, ఇప్పుడు మీరు మమ్మల్ని అల్లాహ్ శిక్ష నుండి కాపాడటానికి ఏమైనా చేయగలరా?" వారంటారు: "అల్లాహ్ మాకు సన్మార్గం చూపి ఉంటే మేము మీకు కూడా (సన్మార్గం) చూపి ఉండే వారం. ఇప్పుడు మనం దుఃఖపడినా లేదా సహనం వహించినా అంతా ఒక్కటే! మనకిప్పుడు తప్పించుకునే మార్గం ఏదీలేదు." [24]

مَثَلُ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ اَعْمَالُهُمْ
كَرَمَادِ ٍۨاشْتَدَّتْ بِهِ الرِّيْحُ فِيْ يَوْمٍ
عَاصِفٍ ؕ لَا يَقْدِرُوْنَ مِمَّا كَسَبُوْا
عَلٰى شَيْءٍ ؕ ذٰلِكَ هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ
⑱

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ بِالْحَقِّ ؕ اِنْ يَّشَاْ
يُذْهِبْكُمْ وَيَاْتِ بِخَلْقٍ جَدِيْدٍ
ۙ⑲

وَّمَا ذٰلِكَ عَلَى اللّٰهِ بِعَزِيْزٍ ⑳

وَبَرَزُوْا لِلّٰهِ جَمِيْعًا فَقَالَ الضُّعَفٰٓؤُا
لِلَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا لَكُمْ
تَبَعًا فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ عَنَّا مِنْ
عَذَابِ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ قَالُوْا لَوْ
هَدٰىنَا اللّٰهُ لَهَدَيْنٰكُمْ ؕ سَوَآءٌ
عَلَيْنَآ اَجَزِعْنَآ اَمْ صَبَرْنَا مَا لَنَا
مِنْ مَّحِيْصٍ ۧ㉑

---

20) సత్య-తిరస్కారుల కర్మలు పునరుత్థాన దినమున ఈ విధంగానే ఎగిరిపోతాయి వారికెలాంటి పుణ్యఫలితం దొరకదు.

21) చూడండి, 22:12 చివరి భాగంలో కూడా ఈ పలుకులే ఉన్నాయి.

22) ఇటువంటి *ఆయత్‌కు* చూడండి, 10:5.

23) ఈవిషయమే ఎన్నోసార్లు విశదీకరించబడింది. చూ.35:16-17, 47:38, 5:54, 4:133.

24) ఈ విధమైన *ఆయాతులకు* చూడండి, 40:47-48, 7:38-39, 33:66, 68. నరకవాసులు ఒకరితోనొకరు వాదులాడుకునే దానికి, చూడండి, 34:31-33.

22. మరియు తీర్పు జరిగిన తరువాత షై'తాను (వారితో) అంటాడు: "నిశ్చయంగా, అల్లాహ్ మీకు చేసిన వాగ్దానమే సత్యమైన వాగ్దానం. మరియు నేను మీకు వాగ్దానం చేసి దానిని భంగం చేశాను. మరియు నాకు మీపై ఎలాంటి అధికారం ఉండేది కాదు; నేను కేవలం మిమ్మల్ని ఆహ్వానించాను, మీరు స్వీకరించారు. [25] కావున మీరు నన్ను నిందించకండి, మిమ్మల్ని మీరే నిందించుకోండి. నేను (సహాయం కోసం) మిమ్మల్ని పిలువలేను మరియు మీరూ (సహాయం కోసం) నన్ను పిలువలేరు. ఇంతకు ముందు మీరు నన్ను, (అల్లాహ్‌కు) సాటిగా కల్పించిన దాన్ని నిశ్చయంగా, నేను తిరస్కరిస్తున్నాను." [26] నిశ్చయంగా దుర్మార్గులకు బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَقَالَ الشَّيْطٰنُ لَمَّا قُضِيَ الْاَمْرُ اِنَّ
اللّٰهَ وَعَدَكُمْ وَعْدَ الْحَقِّ
وَوَعَدْتُّكُمْ فَاَخْلَفْتُكُمْ ؕ وَمَا
كَانَ لِيَ عَلَيْكُمْ مِّنْ سُلْطٰنٍ اِلَّآ
اَنْ دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ لِيْ ۚ فَلَا
تَلُوْمُوْنِيْ وَلُوْمُوْٓا اَنْفُسَكُمْ ؕ مَآ
اَنَا بِمُصْرِخِكُمْ وَمَآ اَنْتُمْ
بِمُصْرِخِيَّ ؕ اِنِّيْ كَفَرْتُ بِمَآ
اَشْرَكْتُمُوْنِ مِنْ قَبْلُ ؕ اِنَّ
الظّٰلِمِيْنَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿22﴾

23. మరియు విశ్వసించి, సత్కార్యాలు చేసే వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేయబడుతుంది. వారి ప్రభువు అనుమతితో వారక్కడ శాశ్వతంగా ఉంటారు. వారితో అక్కడ: "మీకు శాంతి కలుగుగాక (సలాం)!" అని ఆహ్వానం లభిస్తుంది. [27]

وَاُدْخِلَ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا بِاِذْنِ
رَبِّهِمْ ؕ تَحِيَّتُهُمْ فِيْهَا سَلٰمٌ ﴿23﴾

24. మంచి మాట (*కలిమయె 'తయ్యిబ్*)ను, అల్లాహ్ దేనితో పోల్చాడో మీకు తెలియదా? ఒక మేలుజాతి చెట్టుతో! దాని వ్రేళ్ళు (భూమిలో) స్థిరంగా నాటుకొని ఉంటాయి మరియు దాని శాఖలు ఆకాశములో (అంటుకొంటున్నట్లు) ఉంటాయి.

اَلَمْ تَرَ كَيْفَ ضَرَبَ اللّٰهُ مَثَلًا
كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ
اَصْلُهَا ثَابِتٌ وَّفَرْعُهَا فِي السَّمَآءِ
﴿24﴾ لا

---

25) చూ. 4:120. *షై'తాన్* అంటాడు నేను మిమ్మల్ని బలవంతం చేయలేదు. కేవలం వాగ్దానం చేశాను.

26) *షై'తాను* ఎన్నడూ తాను అల్లాహ్ కు సాటి అని అనలేదు. చూడండి, 7:20 మరియు 15:36, 39లలో *షైతాన్* అన్నాడు: 'ఓ నా ప్రభూ! ...' అని మరియు 8:48,59:16లలో: 'నేను అల్లాహ్ కు భయపడతాను....' అని. కాని ప్రజలకు వారి పాపకార్యాలను మంచివిగా కనిపించేటట్లు చేస్తాడు. చూ. 6:43, 8:48, 16:63, 27:24, 29:38 *షైతాన్* ఎన్నడూ తనను తాను అల్లాహ్ కు సమానుడిగా చెప్పుకోలేదు.

27) చూడండి, 10:10.

25. తన ప్రభువు ఆజ్ఞతో, అది ఎల్లప్పుడూ ఫలాలను ఇస్తూ ఉంటుంది. మరియు ప్రజలు జ్ఞాపకముంచుకోవాలని అల్లాహ్ ఈ విధమైన ఉపమానాలు ఇస్తూ ఉంటాడు. [28]

تُؤْتِيْٓ اُكُلَهَا كُلَّ حِيْنٍۢ بِاِذْنِ
رَبِّهَا ۭ وَيَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿25﴾

26. మరియు చెడ్డ మాటను, భూమి నుండి పెకలించచబడిన, స్థిరత్వంలేని, ఒక చెడ్డ జాతి చెట్టుతో పోల్చవచ్చు!

وَمَثَلُ كَلِمَةٍ خَبِيْثَةٍ كَشَجَرَةٍ
خَبِيْثَةِۨ اجْتُثَّتْ مِنْ فَوْقِ الْاَرْضِ
مَا لَهَا مِنْ قَرَارٍ ﴿26﴾

27. విశ్వసించి తమ మాటపై స్థిరంగా ఉన్న వారిని అల్లాహ్ ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ స్థిరపరుస్తాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులను మార్గభ్రష్టులుగా చేస్తాడు. మరియు అల్లాహ్ తాను తలచినది చేస్తాడు. **(7/8)**

يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا بِالْقَوْلِ
الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي
الْاٰخِرَةِ ۚ وَيُضِلُّ اللّٰهُ الظّٰلِمِيْنَ ڐ
وَيَفْعَلُ اللّٰهُ مَا يَشَاۗءُ ﴿27﴾

28. * ఏమీ? నీవు చూడలేదా? అల్లాహ్ అనుగ్రహాలను సత్యతిరస్కారంగా మార్చిన వారిని మరియు తమ జాతి వారిని వినాశగృహంలోకి త్రోసిన వారిని –

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ بَدَّلُوْا نِعْمَتَ اللّٰهِ
كُفْرًا وَّاَحَلُّوْا قَوْمَهُمْ دَارَ الْبَوَارِ ﴿28﴾

29. (అంటే) నరకం – వారంతా అందులో ప్రవేశిస్తారు. మరియు అది ఎంత దుర్భరమైన నివాసము.

جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۭ وَبِئْسَ الْقَرَارُ ﴿29﴾

30. మరియు (ప్రజలను) ఆయన మార్గం నుండి తప్పించటానికి వారు అల్లాహ్‌కు సమానులను (*అందాదులను*) కల్పించారు. వారితో అను: "మీరు (తాత్కాలికంగా) సుఖ సంతోషాలను అనుభవించండి. ఎందుకంటే! నిశ్చయంగా, మీ గమ్యస్థానం నరకాగ్నియే!"

وَجَعَلُوْا لِلّٰهِ اَنْدَادًا لِّيُضِلُّوْا عَنْ
سَبِيْلِهٖ ۭ قُلْ تَمَتَّعُوْا فَاِنَّ مَصِيْرَكُمْ
اِلَى النَّارِ ﴿30﴾

31. నా దాసులలో విశ్వసించిన వారితో *నమా'జ్* స్థాపించమని మరియు మేము వారికిచ్చిన ఉపాధి నుండి రహస్యంగానో, బహిరంగంగానో – బేరం జరగటం గానీ, మిత్రుల సహాయం పొందటం గానీ సాధ్యంకాని దినం రాక పూర్వమే – ఖర్చు పెట్టమని

قُلْ لِّعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْا يُقِيْمُوا
الصَّلٰوةَ وَيُنْفِقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا
وَّعَلَانِيَةً مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا
بَيْعٌ فِيْهِ وَلَا خِلٰلٌ ﴿31﴾

---

28) చూడండి, 39:29.

చెప్పు. [29]

32. అల్లాహ్! ఆయనే, భూమ్యాకాశాలను సృష్టించాడు. మరియు ఆకాశం నుండి నీటిని కురిపించి, దాని నుండి మీ కొరకు ఆహారంగా ఫలాలను పుట్టించాడు. మరియు తన ఆజ్ఞతో, ఓడలను మీకు ఉపయుక్తంగా చేసి సముద్రంలో నడిపించాడు. మరియు నదులను కూడా మీకు ఉపయుక్తంగా చేశాడు.

33. మరియు ఎడతెగకుండా, నిరంతరం పయనించే, సూర్యచంద్రులను మీకు ఉపయుక్తంగా చేశాడు. మరియు రాత్రింబవళ్ళను కూడా మీకు ఉపయుక్తంగా ఉండేట్లు చేశాడు. [30]

34. మరియు మీరు అడిగినదంతా మీకు ఇచ్చాడు. మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించ దలచినా లెక్కించజాలరు. నిశ్చయంగా, మానవుడు అత్యంత దుర్మార్గుడు, అధిక కృతఘ్నుడు.

35. మరియు **ఇబ్రాహీమ్** ఇలా ప్రార్థించిన విషయం (జ్ఞాపకం చేసుకోండి): [31] "ఓ నా ప్రభూ! ఈ నగరాన్ని (**మక్కహ్** ను) శాంతి నిలయంగా ఉంచు! మరియు నన్నూ నా సంతానాన్నీ విగ్రహారాధన నుండి రక్షించు!

36. "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, అవి అనేక మానవులను మార్గభ్రష్టులుగా చేశాయి. ఇక నా విధానాన్ని అనుసరించేవాడు నిశ్చయంగా, నా వాడు. మరియు ఎవడైనా నాకు అవిధేయత చూపితే! నిశ్చయంగా, నీవు క్షమాశీలుడవు, అపార కరుణాప్రదాతవు.

اَللّٰهُ الَّذِىْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَاَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَخْرَجَ بِهٖ مِنَ الثَّمَرٰتِ رِزْقًا لَّكُمْ ۚ وَسَخَّرَ لَكُمُ الْفُلْكَ لِتَجْرِىَ فِى الْبَحْرِ بِاَمْرِهٖ ۚ وَسَخَّرَ لَكُمُ الْاَنْهٰرَ ﴿32﴾

وَسَخَّرَ لَكُمُ الشَّمْسَ وَالْقَمَرَ دَآىِٕبَيْنِ ۚ وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۚ ﴿33﴾

وَاٰتٰىكُمْ مِّنْ كُلِّ مَا سَاَلْتُمُوْهُ ؕ وَاِنْ تَعُدُّوْا نِعْمَتَ اللّٰهِ لَا تُحْصُوْهَا ؕ اِنَّ الْاِنْسَانَ لَظَلُوْمٌ كَفَّارٌ ۠ ﴿34﴾

وَاِذْ قَالَ اِبْرٰهِيْمُ رَبِّ اجْعَلْ هٰذَا الْبَلَدَ اٰمِنًا وَّاجْنُبْنِىْ وَبَنِىَّ اَنْ نَّعْبُدَ الْاَصْنَامَ ؕ ﴿35﴾

رَبِّ اِنَّهُنَّ اَضْلَلْنَ كَثِيْرًا مِّنَ النَّاسِ ۚ فَمَنْ تَبِعَنِىْ فَاِنَّهٗ مِنِّىْ ۚ وَمَنْ عَصَانِىْ فَاِنَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿36﴾

---

29) ఇలాంటి *ఆయాత్‌ల* కొరకు చూ. 3:91, 5:36, 10:54, 13:18, 39:47, 70:11-15.
30) రాత్రింబవళ్ళను గురించి చూడండి, 10:67, 27:86 మరియు 40:61.
31) *ఆయాత్‌లు* 35-41 ఈ *సూరహ్* పేరును సూచిస్తున్నాయి. మరియు ఇబ్రాహీం ('అ.స.) ప్రార్థనను జ్ఞాపకం చేయిస్తున్నాయి.

37. "ఓ మా ప్రభూ! వాస్తవానికి నేను నా సంతానంలో కొందరిని నీ పవిత్ర గృహం (*క'అబహ్*) దగ్గర, పంటలు పండని, ఎండి పోయిన కొండలోయలో నివసింపజేశాను. [32] ఓ మా ప్రభూ! వారిని అక్కడ *నమా'జ్* స్థాపించటానికి ఉంచాను. కనుక నీవు ప్రజల హృదయాలను, వారి వైపుకు ఆకర్షింపజేయి మరియు వారు కృతజ్ఞులై ఉండటానికి వారికి జీవనో పాధిగా **ఫలాలను** సమకూర్చు.

رَبَّنَآ اِنِّيۡۤ اَسۡكَنۡتُ مِنۡ ذُرِّيَّتِيۡ بِوَادٍ غَيۡرِ ذِيۡ زَرۡعٍ عِنۡدَ بَيۡتِكَ الۡمُحَرَّمِۙ رَبَّنَا لِيُقِيۡمُوا الصَّلٰوةَ فَاجۡعَلۡ اَفۡـئِدَةً مِّنَ النَّاسِ تَهۡوِىۡۤ اِلَيۡهِمۡ وَارۡزُقۡهُمۡ مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمۡ يَشۡكُرُوۡنَ ﴿37﴾

38. "ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము గోప్యంగా ఉంచేదంతా మరియు బహిరంగ పరచేదంతా నీకు తెలుసు. మరియు భూమిలో గానీ, ఆకాశంలో గానీ అల్లాహ్ నుండి గోప్యంగా ఉన్నది ఏదీ లేదు.

رَبَّنَآ اِنَّكَ تَعۡلَمُ مَا نُخۡفِيۡ وَمَا نُعۡلِنُ ؕ وَمَا يَخۡفٰى عَلَى اللّٰهِ مِنۡ شَىۡءٍ فِى الۡاَرۡضِ وَلَا فِى السَّمَآءِ ﴿38﴾

39. "సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్ నాకు వృద్ధాప్యంలో కూడా ఇస్మా'యీల్ మరియు ఇస్'హాఖ్‌లను ప్రసాదించాడు. నిశ్చయంగా, నా ప్రభువు ప్రార్థనలను వినేవాడు.

اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِىۡ وَهَبَ لِىۡ عَلَى الۡكِبَرِ اِسۡمٰعِيۡلَ وَاِسۡحٰقَ ؕ اِنَّ رَبِّىۡ لَسَمِيۡعُ الدُّعَآءِ ﴿39﴾

40. "ఓ నా ప్రభూ! నన్ను మరియు నా సంతతి వారిని *నమా'జ్* స్థాపించేవారిగా చేయి. [33] ఓ మా ప్రభూ! నా ప్రార్థనను ఆమోదించు.

رَبِّ اجۡعَلۡنِىۡ مُقِيۡمَ الصَّلٰوةِ وَمِنۡ ذُرِّيَّتِىۡ ۖ رَبَّنَا وَتَقَبَّلۡ دُعَآءِ ﴿40﴾

41. "ఓ మా ప్రభూ! నన్నూ నా తల్లి-దండ్రులను మరియు సమస్త విశ్వాసులను లెక్కల పరిష్కారం రోజు క్షమించు."

رَبَّنَا اغۡفِرۡ لِىۡ وَلِوَالِدَىَّ وَلِلۡمُؤۡمِنِيۡنَ يَوۡمَ يَقُوۡمُ الۡحِسَابُ ﴿41﴾

---

32) ఇస్మాయీల్ ('అ.స.), అతని తల్లి **హాజర్** ('అ.స.)లు మరియు వారి సంతతి వారు.

33) ఇస్'హాఖ్ ('అ.స.) సంతతివారిలో నుండి *బనీ-ఇస్రాయీ'ల్* సంతతి వారు వచ్చారు. మరియు ఇస్మా'యీల్ ('అ.స.) సంతతి వారిలో నుండి *ఖురైషులు* వచ్చారు. వారందరిలో కూడా అల్లాహ్ (సు.త.)కు అవిధేయులైన వారు కూడా ఉన్నారు.

وَلَا تَحْسَبَنَّ اللّٰهَ غَافِلًا عَمَّا
يَعْمَلُ الظّٰلِمُوْنَ ۬ؕ اِنَّمَا يُؤَخِّرُهُمْ
لِيَوْمٍ تَشْخَصُ فِيْهِ الْاَبْصَارُ ﴿42﴾

42. మరియు ఈ దుర్మార్గుల చేష్టల నుండి అల్లాహ్ నిర్లక్ష్యంగా ఉన్నాడని నీవు భావించకు.[34] నిశ్చయంగా, ఆయన వారిని – వారి కళ్ళు, రెప్ప వేయకుండా ఉండిపోయే – ఆ రోజు వరకు వ్యవధి నిస్తున్నాడు.

مُهْطِعِيْنَ مُقْنِعِيْ رُءُوْسِهِمْ لَا
يَرْتَدُّ اِلَيْهِمْ طَرْفُهُمْ ۚ وَاَفْـِٕدَتُهُمْ
هَوَآءٌ ؕ ﴿43﴾

43. (ఆ రోజు) వారు తలలు పైకెత్తి పరిగెత్తుతూ ఉంటారు, వారి చూపులు వారి వైపునకు కూడా తిరిగిరావు. మరియు వారి హృదయాల్లో శూన్యం ఆవరిస్తుంది.

وَاَنْذِرِ النَّاسَ يَوْمَ يَاْتِيْهِمُ
الْعَذَابُ فَيَقُوْلُ الَّذِيْنَ ظَلَمُوْا
رَبَّنَآ اَخِّرْنَآ اِلٰٓى اَجَلٍ قَرِيْبٍ ۙ
نُّجِبْ دَعْوَتَكَ وَنَتَّبِعِ الرُّسُلَ ؕ
اَوَلَمْ تَكُوْنُوْۤا اَقْسَمْتُمْ مِّنْ قَبْلُ
مَا لَكُمْ مِّنْ زَوَالٍ ﴿44﴾

44. మరియు (ఓ ము'హమ్మద్!) శిక్షపడే ఆ రోజు గురించి ప్రజలను నీవు హెచ్చరించు. ఆ రోజు దుర్మార్గం చేసినవారు అంటారు: "ఓ మా ప్రభూ! నీ సందేశాన్ని స్వీకరించటానికి ప్రవక్తలను అనుసరించటానికి, మాకు మరి కొంత వ్యవధి నివ్వు!" [35] (వారికి ఇలాంటి సమాధానం ఇవ్వబడుతుంది): "ఏమీ? ఇంతకు ముందు 'మాకు వినాశనం (క్షీణ దశ) లేదు.' అని ప్రమాణం చేసి చెప్పిన వారు మీరు కాదా?

وَّسَكَنْتُمْ فِيْ مَسٰكِنِ الَّذِيْنَ
ظَلَمُوْۤا اَنْفُسَهُمْ وَتَبَيَّنَ لَكُمْ
كَيْفَ فَعَلْنَا بِهِمْ وَضَرَبْنَا لَكُمُ
الْاَمْثَالَ ﴿45﴾

45. "మరియు తమకు తాము అన్యాయం చేసుకున్న వారి నివాసాల్లో మీరు నివాసము ఏర్పరచుకున్నారు. మరియు మేము వారితో ఎలా వ్యవహరించామో మీకు బాగా తెలుసు. మరియు మేము మీకు ఎన్నో ఉపమానాలు కూడా ఇచ్చాము."

وَقَدْ مَكَرُوْا مَكْرَهُمْ وَعِنْدَ اللّٰهِ
مَكْرُهُمْ ؕ وَاِنْ كَانَ مَكْرُهُمْ
لِتَزُوْلَ مِنْهُ الْجِبَالُ ﴿46﴾

46. మరియు వాస్తవానికి వారు తమ కుట్ర పన్నారు మరియు వారి కుట్ర అల్లాహ్‌కు బాగా తెలుసు. కాని వారి కుట్ర కొండలను తమ చోటునుండి కదిలింప గలిగేది కాదు.[36]

---

34) దుర్మార్గులంటే ఇక్కడ అల్లాహుతఆలా కు సాటి కల్పించిన వారు.

35) చూడండి, 6:27.

36) చూడండి, 19:90-91. పై తాత్పర్యం ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) గారిది. కొందరు వ్యాఖ్యాతలు ఈ విధంగా కూడా బోధించారు: *'ముష్రిక్ ఖురైషులు* దైవప్రవక్త ము'హమ్మద్

47. కనుక అల్లాహ్ తన ప్రవక్తలకు చేసిన వాగ్దానాన్ని భంగపరుస్తాడని భావించకు. నిశ్చయంగా, అల్లాహ్! సర్వశక్తిమంతుడు, ప్రతీకారం చేయగలవాడు.

فَلَا تَحْسَبَنَّ اللّٰهَ مُخْلِفَ وَعْدِهٖ
رُسُلَهٗ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿47﴾

48. ఈ భూమి మరొక భూమిగా మరియు ఆకాశాలు (వేరే ఆకాశాలుగా) మారే రోజు; [37] ఆ ఏకైకుడు, ప్రబలుడు అయిన అల్లాహ్ ముందు అందరూ ప్రత్యక్షమవుతారు.

يَوْمَ تُبَدَّلُ الْاَرْضُ غَيْرَ الْاَرْضِ
وَالسَّمٰوٰتُ وَبَرَزُوْا لِلّٰهِ الْوَاحِدِ
الْقَهَّارِ ﴿48﴾

49. మరియు ఆ రోజు అపరాధులను సంకెళ్ళలో కూడబెట్టి, బంధించి ఉంచటాన్ని నీవు చూస్తావు.

وَتَرَى الْمُجْرِمِيْنَ يَوْمَئِذٍ مُّقَرَّنِيْنَ
فِى الْاَصْفَادِ ﴿49﴾

50. వారి వస్త్రాలు తారు (నల్లని జిడ్డు ద్రవం)తో చేయబడి ఉంటాయి మరియు అగ్నిజ్వాలలు వారి ముఖాలను క్రమ్ముకొని ఉంటాయి –

سَرَابِيْلُهُمْ مِّنْ قَطِرَانٍ وَّتَغْشٰى
وُجُوْهَهُمُ النَّارُ ﴿50﴾

51. అల్లాహ్ ప్రతి ప్రాణికి దాని కర్మల ప్రతిఫలం ఇవ్వటానికి – నిశ్చయంగా, అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు.

لِيَجْزِىَ اللّٰهُ كُلَّ نَفْسٍ مَّا
كَسَبَتْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ
﴿51﴾

52. ఇది (ఈ ఖుర్ఆన్) మానవులకు ఒక సందేశం. వారు దీనితో హెచ్చరించబడటానికి మరియు నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) ఒక్కడే ఆరాధ్య దైవమని వారు తెలుసుకోవడానికి మరియు బుద్ధిమంతులు గ్రహించడానికి ఇది పంపబడింది.

هٰذَا بَلٰغٌ لِّلنَّاسِ وَلِيُنْذَرُوْا بِهٖ
وَلِيَعْلَمُوْۤا اَنَّمَا هُوَ اِلٰهٌ وَّاحِدٌ
وَّلِيَذَّكَّرَ اُولُوا الْاَلْبَابِ ﴿52﴾

*****

('స'అ.స.)ను చంపటానికి పన్నాగాలు పన్నారు. కాని వారు తమ పన్నాగాలలో నెగ్గలేక పోయారు, విఫలులయ్యారు.'

37) చూడండి, 20:105-107.

***